- పరికరాల అమరిక, పరిశీలనలకు సంబంధించిన బొమ్మలు గీయడం
- బ్లాక్ డయాగ్రమ్, ఫ్లోచార్ట్, వర్గీకరణ పట్టికలు రూపొందించడం.
- సృజనాత్మక చిత్రాలు, నమూనాలు, ప్రత్యామ్నాయ పరికరాలు తయారు చేయడం.
- సమాచారాన్ని, ఫలితాలను రేఖాచిత్రాల రూపంలో వ్యక్తపరచడం.

**బోధనా విధానాలు :**

- పరిశీలించిన పరిసరాలను, పాఠ్యాంశ భావనలకు చెందిన ప్రయోగాలను, రూపొందించిన నమూనాలను, ప్రత్యామ్నాయ పరికరాలను బొమ్మల రూపంలో గీయించాలి.
- గీసిన బొమ్మలలో భాగాలు గుర్తింపజేయాలి. వివిధ భాగాల యొక్క ప్రత్యేకతలను చెప్పించాలి.
- పాఠ్యాంశాలకు చెందిన బొమ్మలు, చిత్రాలు గీయించాలి. నమూనాలు తప్పక రూపొందింపజేయాలి.
- బొమ్మలోని వివిధ భాగాల యొక్క పరిమాణాలు వాస్తవానికి దగ్గరగా ఉండేలా గీయించాలి.
- ప్రయోగ అమరిక బొమ్మ గీసినపుడు, అమరిక విధానం, పనిచేసే విధానం, ఫలితాల గురించి మాట్లాడించాలి.
- గ్రాఫ్‌లు, ఫ్లో చార్టులు గీసినపుడు వాటి విశ్లేషణ చేయించాలి.
- బొమ్మ గీయునపుడు ఎక్కడ ప్రారంభించాలి, ఎక్కడ ముగించాలో, దేని తర్వాత ఏది గీయాలో వివరించాలి. బొమ్మలోని వివిధ భాగాల పేర్లు, అవి చేసే పనులు వివరించగలగాలి.

**VI. ప్రశంస, విలువలు, సౌందర్యాత్మక, అభినందించడం**

విద్యార్థులలో విలువలు పెంపొందించడం, ఇతరులను గౌరవించడం, శాస్త్రీయ అంశాలను, శాస్త్రజ్ఞులను ప్రశంసించడం, ప్రకృతిలోని అంశాల పట్ల సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండడం, వాస్తవాన్ని అంగీకరించడం, ఆసక్తి కలిగిన అంశాలలో పాల్గొనడం, సృజనాత్మకంగా భావవ్యక్తీకరణ చేయడం విజ్ఞానశాస్త్రంలో ఒక అంశం. ఈ విద్యాప్రమాణంలో కింది అంశాలు ఉంటాయి.

- జీవ, భౌతిక, రసాయన శాస్త్రాల్లోని ప్రత్యేకతలను అభినందించడం.
- శాస్త్రవేత్తల కృషిని, ప్రకృతిలోని దృగ్విషయాలను ప్రశంసించడం
- ఆసక్తి కలిగిన అంశాలలో (సైన్స్‌క్లబ్, సెమినార్స్ ....) పాల్గొనడం.
- సృజనాత్మకంగా కొన్ని భావనలపై నినాదాలు, కవితలు, కరపత్రాలు రాయడం.
- గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే తత్వం అలవడడం.
- వాస్తవాన్ని అంగీకరించడం, శాస్త్రాన్ని నమ్మడం వంటి లక్షణాలు పెంపొందించడం.
- ప్రకృతిలోని, జీవులలోని సౌందరాత్మకతను అవగాహన చేసుకోవడం.

**బోధనా విధానాలు :**

- విద్యార్థులతో పాఠశాలలో సైన్స్ క్లబ్‌లు ఏర్పాటు చేసి, విద్యార్థులను భాగస్వాములుగా చేయాలి.
- వివిధ శాస్త్రవేత్తల జన్మదినాలను నిర్వహించాలి. వారి గొప్పదనాన్ని కీర్తించడం, వారు కనుగొనిన అంశాలను, వాటి ఉపయోగాలను వెలుగులోకి తేవడం, వివిధ అంశాలపై చర్చలు, సెమినార్లు, వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలి.
- సమకాలీన అంశాలపై, దృగ్విషయాలపై, ప్రకృతికి సంబంధిత అంశాలపై నినాదాలు, కరపత్రాలు, కవితలు, కార్టూన్లు గీయించాలి. రాయించాలి.
- ప్రకృతిలోని వివిధ అంశాల యొక్క గొప్పతనాన్ని, వాటి మధ్య సంబంధాన్ని గుర్తింపచేయాలి. వాటి ప్రాధాన్యతను తెలియజేయడం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించాలి.
- పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపోటముల కంటే పాల్గొనుట ముఖ్యమని తెలియజేప్పాలి.
- శాస్త్రంలోని వాస్తవాలను అంగీకరింపజేయడం, తాత్వికంగా ఆలోచింపజేయడం, ప్రశంసించడం వంటి లక్షణాలు పెంపొందింపజేయాలి.

**VII. నిజజీవిత వినియోగం – జీవవైవిధ్యం**

శాస్త్ర జ్ఞానంతో మనిషి ప్రకృతిని అర్థం చేసుకోవాలి, ప్రకృతిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి, ప్రకృతిని పరిరక్షించుకోవాలి. కాని మనం మొదటి రెండు అంశాలకు ప్రాధాన్యతనిచ్చి, చివరి రెండు అంశాలను మరుగునపడేస్తున్నాం. కావున ఈనాడు ఎన్నో ఉపద్రవాలు మానవాళిని నలుదిక్కులా చుట్టుముడుతున్నాయి. కాని ప్రకృతిని చూసి స్పందించే మనసున్న మనుష్యులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలి.

జీవవైవిధ్యాన్ని కాపాడడం. తమ కర్తవ్యంగా భావించే వ్యక్తులుగా తీర్చిదిద్దాలి. సైన్సు నేర్చుకోవడమంటే సమాజ హితాన్ని కోరుకోవడం, మానవ సంక్షేమాన్ని కాంక్షించడమని తెలుసుకునేలా చేయాలి.

శాస్త్రం ఒక క్రమబద్ధమైన ఆలోచనా స్రవంతి. ఇది నిరూపిత సత్యం. విశ్వరహస్యాలను చేదిస్తూ, విజ్ఞాన శాస్త్రం రోజు రోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. శాస్త్రసాంకేతిక రంగాలు నిరంతరం సరికొత్త ఆవిష్కరణలను చేస్తూ, మానవ జీవితాన్ని సుఖమయం చేస్తున్నాయి. అలాగే తరగతిగదిలో కూడా శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని నిజజీవిత సమస్యల సాధన కోసం, వాటి పరిష్కారం కోసం వినియోగించుకోగలగాలి. ఈ విద్యా ప్రమాణంలోని ప్రధాన అంశాలు

- జీవవైవిధ్య ప్రాధాన్యతను గుర్తించడం
- ప్రకృతి పరిరక్షణకు కృషి చేయడం
- ప్రతి జీవికి జీవించే హక్కు ఉందని గుర్తించడం
- మానవుల ప్రవర్తన వల్ల ప్రకృతికి జరిగే హానిని తెలుసుకోవడం
- ప్రకృతి, పర్యావరణం పట్ల అవగాహనతో, బాధ్యతగా వ్యవహరించడం.
- ప్రకృతిలో అంతరించిపోయే జాతులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం.
- తాము పొందిన జ్ఞానాన్ని నిజజీవిత సందర్భాలలో వినియోగించడం.

**బోధనా విధానాలు :**

- ప్రతిపాఠ్యాంశంలోని భావనల అవగాహన తర్వాత నిజజీవిత సన్నివేశాలకు అన్వయం చేయాలి. విద్యార్థులు వాటిని వినియోగించేలా చేసి వచ్చిన ఫలితాలను చెప్పించాలి.
- జీవవైవిధ్యాన్ని పరిరక్షించే కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములు చేయాలి. ప్రచార కార్యక్రమాలు సొంతంగా రూపొందించి అమలు చేసేలా ప్రోత్సహించాలి.
- ప్రకృతిలోని ప్రతిజీవి ఆవశ్యకతను, అది తమ జీవితానికి ఏ విధంగా సహకరిస్తుందో తెలియజేయాలి.
- ప్రకృతికి హాని కలిగించకుండా ప్రవర్తించేలా అవగాహన కల్పించాలి. ప్రకృతి మానవుని సొంతం కాదని అది ఒక భాగమని గ్రహించేలా చేయాలి.

××××

# 3. నాణ్యమైన బోధన

## పరిచయం

నాణ్యమైన బోధన అంటే ఏమిటి?

- నాణ్యమైన బోధన విద్యార్థులను తమకు తాముగా నేర్చుకొనేలా ప్రేరేపించాలి. ప్రేరణ పొందిన విద్యార్థులు తరగతి గదిలో చురుకుగా పాల్గొని, భావనలను అర్థం చేసుకొని పరిశీలించి, ప్రశ్నించి, చర్చించి, శోధించడము చేస్తారు.

  అర్థం చేసుకొన్న భావనలను నిజ జీవితంలో సందర్భోచితంగా వినియోగిస్తారు. ఇవి నూతన ఆలోచనలకు దోవ తీస్తాయి.

- నాణ్యమైన బోధన సరియైన అభ్యసనకు దోవతీస్తుంది. పతిష్టమైన అభ్యసనము బోధనను సరియైన రీతిలో ప్రభావితము చేస్తుంది. బోధన– అభ్యసనలు ఒక దానినొకటి తీవ్రంగా ప్రభవితం చేసుకుంటాయి. ప్రస్తుతం తరగతి గదిలో జరుగుతున్న బోధనలో ప్రధానంగా పాఠాన్ని చదవడము, వివరించడము వలన విద్యార్థులు అభ్యసన ప్రక్రియలో చురుకుగా పాల్గొనడము జరగదు. అసలు విద్యార్థులు పాఠ్యాంశాలను చదవగలుగుతున్నారా ? చదివిన దాన్ని అవగాహన చేసుకోగలుగుతున్నారా ? అవగాహన పొందిన అంశాలను, సొంతమాటల్లో చెప్పగలరా? రాయగలరా? అవసరమైన సందర్భాలలో అవగాహన పొందిన అంశాలను వినియోగించుకోగలరా ?

  ఈ కనీస సామర్థ్యాలు లేని పిల్లలు బోధనభ్యసన పక్రియలో మొక్కుబడిగా పాల్గొనడం, అవసరమైనప్పుడు బట్టీ పట్టడం చేస్తున్నారు.

మొక్కుబడిగా సాగే సంప్రదాయ ఉపన్యాస పద్ధతి, ఉత్తేజ పూరితమైన అభ్యసనానికి దోవతీయదు. కనుక ఈ పరిస్థితి నుంచి బయట పడడానికి, ఉపాధ్యాయులు నూతన బోధన పద్ధతులు, బోధనా నైపుణ్యాలను పొందాలి. మఱియు నాణ్యమైన బోధన లోని అంశాలు ఏమిటో తెలుసుకోవాలి.

## నాణ్యమైన బోధనలోని అంశాలు

**ఉపాధ్యాయుడు :**

**ఉపాధ్యాయునికి విషయ పరిజ్ఞానములో ప్రావీణ్యత (భావనలపై పట్టు)**

పాఠ్యపుస్తకములోని అన్ని పాఠ్యాంశాల భావనలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలి. పాఠ్యపుస్తకానికే పిరిమతము కాకుండ, ఇతర పఠనా సామగ్రిని వినియోగించుకొని, అదనపు సమాచారాన్ని సేకరించుకోవాలి. సమకాలీన సంఘటనలకు సంబంధించి, శాస్త్రీయ భావనలను తెలుసుకొని, పాఠ్యాంశములోని భావనలకు తెలుసుకొని, పాఠ్యాంశములోని భావనలకు అనుసంధానం చేయగలగాలి. ఇతర ఉపాధ్యాయులతో చర్చించాలి. సైన్సు రిపోర్టర్, Down earth, Science today కొని ఇంటరనెట్ ఉపయోగించుకొని లాంటి పత్రికలను చదివి, ఎప్పటికప్పుడు విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. ఈ అంశాలను 'టీచింగ్ నోట్స్' లో నమోదు చేసి, విద్యార్థులకు పాఠ్యాంశ బోధన సమయాలలో అందించాలి.

- ఉపాధ్యాయుడు బోధన లక్ష్యాలను సాధించేందుకు ముందుగా సమగ్రముగా తయారు చేసుకొన్న బోధన ప్రణాళిక ఉండాలి. ఉదాహరణల ద్వారా బోధన బోధించే విషయ లక్ష్యాలను సాధించేందుకు విభిన్నమైన, ఉదాహరణలను ఇవ్వాలి. నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులు చేసిన పొరపాట్లను, తప్పులను బోధనను సంపన్నం చేసుకోవడానికి మరియు విద్యార్థులు స్వీయ మూల్యాంకనము చేసుకొనేలా వినియోగించుకుంటారు.

**అనుభవం ద్వారా బోధన**

**కృత్యం :** కల్పించడము, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అనుభవం ద్వారా అభ్యసనాన్ని పెంపొందించుకొనేలా అవకాశాలను కల్పించాలి. ఉపాధ్యాయులు విద్యార్థులను సరికొత్త ఆసక్తికర అంశాన్ని, వారి మార్గదర్శనంలో నిర్వహించేందుకు అవకాశమిస్తూ అభ్యసనము ఆహ్లాదకరమైన ఆట అవుతుంది.

- వివిధ జ్ఞానేంద్రియాలకు ఒకేసారి ఏవి కల్పించే ఏ కృత్యాన్ని అయిన సాధారణంగా అనుభవం అంటారు. ఇది తరువాత వ్యక్తిగతంగా, గ్రూప్‌గా వ్యక్తీకరించబడుతుంది.
- సైన్సు సూత్రాలను, నిర్వచనాలను వల్లె వేయించడమే, సైన్సు బోధన అవదు. కృత్యాల ద్వారా స్వీయ ఆచరణలోనికి తీసికెళ్ళడం ద్వారా మాత్రమే సైన్సును బోధించగలము.

బోధనోపకరణాలను విద్యార్థులు తామే స్వయంగా ఉపయోగించుకొనేలా చేయాలి. వాటి పరిరక్షణ కూడ వారిదే ఉపాధ్యాయుడు పాఠ్యాంశానికి తగినట్లు ఆసక్తికర బోధనాపకరణాలను తయారు చేసుకోవాలి.

- పిల్లలను జట్లు చేసి, ఒక జట్టుతో వేరొక జట్టు చర్చించేలా చేయాలి. ఒకరికొకరు సహాయపడటం ద్వారా సమర్థవంతముగా నేర్చుకోగలుగుతారు. కాని, సాధరణంగా, మనతరగతి గదిలో విద్యార్థులు నిశ్శబ్దంగా కూర్చోడము, ఉపాధ్యాయులు చెప్పింది మౌనంగా వినడం, చేసింది చూడడము, నల్లబల్లపై రాసింది నోట్ పుస్తకాలలో రాసుకోవడం, బట్టీ పట్టడము, ప్రశ్నించినపుడు మాత్రమే జవాబులు చెపుతారు. కాని విద్యార్థులు భావనలపై ప్రశ్నించారా ? ఆలోచించారా? చర్చించరా, చేసిచూపించరా, కారణాలు తెలుసుకొన్నారు, సమస్యలకు పరిష్కారాలు ఎంచుకొన్నారా లాంటి వేమి జరగవు తరగతి గదిలో వారు సమాచారాన్ని నేరుగా పొందే ప్రయత్నం చేస్తారు తప్ప, తమంత తాము పొందే ప్రయత్నం చేయరు. ఇలాంటి, పరిస్థితులను మార్చుటకు, ఉపాధ్యాయులు ప్రశ్నలు అడిగేలా చేయడం, ఆలోచింప చేయడం, కృత్యాలను నిర్వహింపచేయడం, ఇవ్వడం లాంటివి చేయాలి. పాఠంలోని విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా బోధించడము వలన కంటే, పాఠశాలలో అనుభవంలోకి వచ్చిన అంశాల ద్వారా ఎక్కువ నేర్చుకుంటారు.

  ఏదో ఒక ప్రయోగంను తరగతిలో చూపించడము కన్న, విద్యార్థులను ప్రయోగశాలకు తీసుకపోయి, ప్రయోగాన్ని వారిచే చేయించడము వలన, వారు పరిశీలించగలుగుతారు. ప్రయోగం చేయగలుగుతారు. కొత్త సమాచారాన్ని సేకరించగలుగుతారు. విశ్లేషించగలుగుతారు. దీని వలన చాలా త్వరగా విషయ అవగాహన కలుగుతుంది. నూతన ఆలోచనలకు నాంది పలుకుతారు.

**తరగతి గది నిర్వహణ :**

1. తరగతిలో విద్యార్థులందరి స్థాయి ఒకే విధంగా ఉంటుందా ?
2. తరగతిలో విద్యార్థులందరు ఒకే విధంగా పాల్గొంటారా ?
3. పిల్లలందరు అన్ని ప్రక్రియలలో ఒకే రకంగా పాల్గొంటారా ?
4. అన్ని కృత్యాలలో అందరిని భాగస్వాములుగా చేయగలమా ?
5. ఒక్కొక్క విద్యార్థికు సమయాన్ని కేటాయించగలుగుతున్నామా ?
6. ఆత్మన్యూనత కలిగిన విద్యార్థులకు ఆత్మవిశ్వాసం కలిగించుతున్నామా ?
7. విద్యార్థుల సృజనాత్మక శక్తిని మనం ప్రశంసిస్తున్నామా ?
8. అసలు మన తరగతి గదిలో ఉపాధ్యాయునికి, విద్యార్థికి మధ్య చర్చా, ప్రతిస్పందనలు జరిగే అవకాశం ఉందా ?

9. మనం విద్యార్థులు ప్రశ్నించడాన్ని అనుమతిస్తున్నామా ?

10. విద్యార్థుల తల్లిదండ్రులతో పరిచయాలను కలిగి ఉంటున్నామా ?

విద్యార్థులందరు ఏదో ఒక ప్రక్రియలో సరిగా పాల్గొనలేకపోవచ్చు. ఒక విద్యార్థికి మాట్లాడటము కష్టము కావచ్చు, మరియొక విద్యార్థికి వ్రాయటములో ఇబ్బంది ఉండవచ్చు. ఇంకొకరికి ఏకాగ్రత లేకపోవచ్చు. అందరు విద్యార్థులు అన్ని విషయాలలో ఒకేలా ఉండరు. వానిని ఉపాధ్యాయులు గుర్తించి, ఎవరికి ఎక్కడ ఉపాధ్యాయుని సహాయము కావాలో అక్కడ వారికి సహకారము అందించాలి. కాని ఉపాధ్యాయులుగా మనము ఒక్క విషయము మాత్రము మర్చిపోకూడదు. ఏ విద్యార్థికైన నేర్చుకునే సామర్థ్యమే లేకుండ మాత్రము ఉండదు. ఉపాధ్యాయుని ప్రావీణ్యత ఇక్కడ చూపించాలి. విద్యార్థులు ఏ దశలో అయితే నేర్చుకోవటము ఆపివేశారో అక్కడ నుండి మొదలు పెట్టి పిల్లలందరి స్థాయికి తీసుకురాగలగాలి.

- ప్రతి విద్యార్థి యొక్క అభ్యసన సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకోవాలి. విద్యార్థి సామర్థ్యమును, తరగతిలో పాల్గొనటం, విద్యార్థి నేర్చుకునే పద్ధతులు, పని సామర్థ్యము, హేతుబద్ధత, సమన్వయముతో అర్థము చేసుకొనుట లాంటి ఇత్యాది అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.
- విద్యార్థులు నేర్చుకొనటాన్ని ఇష్టపడేటట్లుగా ఉపాధ్యాయులు మెరుగైన ప్రతిభావంతమైన బోధనా పద్ధతులు అన్వేషించి, వినియోగించుకోవాలి.
- తరగతిలోని విద్యార్థులను వారి పేర్లతో పిలవాలి. విద్యార్థులకు తగిన గుర్తింపు ఇవ్వాలి.
- విద్యార్థులు సృజనాత్మక శక్తిని గుర్తించి ప్రశంసించాలి.
- విద్యార్థులు నేర్చుకునటాన్ని ఇష్టపడేటట్లుగా ఉపాధ్యాయులు మెరుగైన, ప్రతిభావంతమైన బోధనా పద్ధతులు అన్వేషించి, వినియోగించుకోవాలి.
- తరగతిలోని విద్యార్థులను వారి పేర్లతో పిలవాలి. విద్యార్థులకు తగిన గుర్తింపు ఇవ్వాలి.
- విద్యార్థుల సృజనాత్మక శక్తిని గుర్తించి ప్రశంసించాలి.
- ఉపాధ్యాయులు తమ సమయాన్ని దీనికెంత ఉపయోగిస్తున్నామో చూచుకోవాలి. విద్యార్థులకు కూడా వివిధ ప్రక్రియలకు ఎంత సమయాన్ని కేటాయిస్తున్నాము అనేది కూడ దృష్టిలో ఉంచుకోవాలి.
- ఉపాధ్యాయునికి వివిధ అంశాలపై అంటే, సాహిత్యముపై కావచ్చు, విజ్ఞాన శాస్త్రములపై కావచ్చు, సామాజిక అంశాలపై కావచ్చు. అవయవ దానముపై కావచ్చు, రక్తదానము పై కావచ్చు ఒక దృక్పదము ఉ ంటుంది. మనము సహజముగా దానినే పిల్లల దృక్పదముగా మార్చే ప్రయత్నము చేస్తాము. కాని ఉ పాధ్యాయుల అభిప్రాయములనే సమర్ధించకుండా వాటినే వ్యతిరేకించే అవకాశమును కూడ విద్యార్థులకు అందించగలగాలి. చర్చలు జరిగే అవకాశము కూడ ఇవ్వాలి. అప్పుడు మనము మంచి టీచర్ పిల్లలు

స్వతంత్రముగా ఆలోచించగలుగుతారు. ఉదాహరణకు మనము వింటూ ఉంటాము. పిల్లలు "మాసార్ చెప్పారు కాబట్టి అదే నిజము" అని ఇతరవ్యక్తులతో అంటూ ఉంటారు.

- క్రమశిక్షణ (Discipline) అంటే పిల్లలు మాట్లాడకుండా ఉండటము, మంచి మార్కులు, గ్రేడ్‌లు సంపాదించటము అనుకుంటాము. కాని "discere" అనే పటము 'లాటిన్' నుండి వచ్చినది. అంటే అర్థము 'to learn' నేర్చుకోవడం. అంటే discipline నేర్చుకోవడం.
- విద్యార్థులకు ప్రశ్నించే అవకాశము లేకుండా చేయడం, ప్రశ్నల వలన పాఠ్యాంశాలను పూర్తి చేయడము అనే భావనలతో ఉంటాము. కాని విద్యార్థుల అభివృద్ధి మరియు జ్ఞాన సముపార్జన ఎప్పుడు సాధ్యమవు తుందంటే, ఉపాధ్యాయులను ప్రశ్నలతో పరీక్షించే అవకాశము కల్పించినపుడే.
- విద్యార్థులకు ఉపాధ్యాయుల పట్ల భయముంటేనే సరిగా నేర్చుకుంటారు అనుకోవడం పాత ఆలోచన. భయము అన్నది నేర్చుకుంటారు అనుకోవడం పాత ఆలోచన భయము అన్నది నేర్చుకోవటానికి పెద్ద అవరోధము. విద్యార్థుల పట్ల సరియైన వైఖరి, ప్రేమ, జాగ్రత్త, సహాయకారిగా ఉండాలి.

**వనరుల సమీకరణ – సద్వినియోగం :**

ఉపాధ్యాయుడు, సరియైన, చౌక అయిన, స్థానిక వనరులతో తయారుచేసుకొన్న బోధనాభ్యసన పరికరాలు వినియోగించుకోవాలి. మరిన్ని బోధనభ్యసన పరికరాలు సమీకరించుకోవాలి.

1. మనం బోధనభ్యసన వనరులను తయారు చేయడం, సమీకరించుకోవడం చేయగలుగుతున్నామా?

ఉపాధ్యాయులు సరియైన వనరులను, నమూనాలను, ప్రత్యామ్నాయ పరికరాలను, చార్టులను విద్యార్థులకు అందించాలి.

ఉదా: కాంతి సమక్షములో కిరణజన్య సంయోగక్రియ జరిగినపుడు ఆక్సీజనం విడుదల అగుట అనే ప్రయోగములో హైడ్రిల్లా మొక్కకు బదులుగా "నాచు"ను కూడ ఉపయోగించవచ్చు.

1. బోధనా ప్రక్రియ కొరకు మనం అనుబంధ గ్రంథాలను (Reference books) ఉపయోగిస్తున్నామో? ఏమేరకు ఉపయోగిస్తున్నాము ?

   మారిన పాఠ్యపుస్తకాలు చాల (open ended) బహుళ సమాధాన ప్రశ్నలను మన ముందు ఉంచాయి. ఈ ప్రశ్నల సమాధానాలకు, విషయ అవగాహనకు సంబంధం ఉంది. ఈ ప్రశ్నలకు సమాధానాలు కేవలం పాఠ్య పుస్తకాలలో దొరకవు. కనుక అనుబంధ గ్రంథాలను కల్గి ఉండటము, వాటిని వినియోగించడము అనివార్యంగా, కీలకంగా మారింది. ఉపాధ్యాయులు నిత్య, నిరంతర విద్యార్థులుగా ఉండవలసిందే.

- ఉదాహరణ : (1) కాంతి చర్య, నిష్కాంతి చర్యలకు సంబంధించి ప్రాథమిక సమాచారాన్ని 10వ తరగతి పుస్తకములో ఇవ్వటము జరిగింది. దీని యొక్క వివరణ (Mechanisum) ఇంటర్మీడియట్ పుస్తకమును, మొక్కల శరీర ధర్మ శాస్త్రంలో నుండి వివరణలను సేకరించవలసి ఉంటుంది.

కొన్ని బోధనాభ్యసన సామగ్రిని తయారుచేయడంలో విదార్థుల భాగస్వామ్యం కూడ ఉండాలి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణముగా సామాగ్రిని సమకూర్చుకొని వినియోగించాలి. విద్యార్థులు కొన్ని నమూనాలను స్వీయ అభ్యసన కోసం తయారు చేసుకొనేట్లు చూడాలి.

**విద్యార్థుల పట్ల వైఖరి (Emotional attachment)**

పిల్లలందరూ అంతర్గత శక్తులతో జన్మిస్తారు. వాటిని ప్రేరేపించి నేర్చుకునే అవకాశం కల్పిస్తే పిల్లలందరూ నేర్చుకోగలరు. ఆసక్తి కలిగించే, అవసరమనిపించే విధంగా వారిని ప్రోత్సహిస్తే పిల్లలందరు నేర్చుకోగలరు. వారి ఏమి రాదు అనే భావన నుండి ఉపాధ్యాయులు బయటికి రావాలి. పిల్లల పట్ల సహానుభూతితో వారి వ్యక్తిగత సమస్యలను, అవసరాలను స్థాయిలను సహకరిస్తే అందరూ అభ్యసించగలరు. వారు నేర్చుకోలేకపోతే ఉపాధ్యాయులు కల్పించే అభ్యసన ప్రక్రియలలో లోపం ఉందని గుర్తించాలి.

పిల్లలను ఒత్తిడికి గురిచేస్తే క్రియాత్మక ఆలోచనలు, నిర్ణయం తీసుకొనే శక్తి, జ్ఞాపక శక్తి, ఉత్ప్రేరణ, ప్రణాళిక, న్యాయ నిర్ణయము మరియు సృజనాత్మకత లాంటివి ఏవైతే సంపూర్ణ మానవునిగా అభివృద్ధి చేస్తాయే ఆయా లక్షణాలను పిల్లలు నేర్చుకోలేకపోతారు.

ఉపాధ్యాయునికి బదులుగా కంప్యూటరులను, రోబోలను ఉపయోగించగలమా ?

సాంకేతికత అభివృద్ధితో బోధనభ్యసన ప్రక్రితో చాల మార్పులు వచ్చాయి. వస్తాయి కూడా కాని ఉ పాధ్యాయునికి ప్రత్యామ్నాయం మాత్రం లేదు. రాదు కూడ ఎందుకంటే బోధనభ్యసన ప్రక్రియతో పిల్లల పట్ల ఉపాధ్యానియునికి ఉన్న (ఉండాల్సిన) అపారమైన ప్రేమ, అభిమానం ముఖ్యమైన భూమికను పోషిస్తుంది.

**వివిధ బోధనా పద్ధతులు (Multiple Models & Teaching)**

తరగతిలో విద్యార్థులు రకరకాలు స్థాయిలో, ఆసక్తులతో వేరువేరు నేపధ్యాలతో, వివిధ అవసరాలు కలిగి ఉంటారు. వారందరికి ఒకవిధమైన బోధనా విధానాన్ని అనుసరిస్తే ఫలితాలు రావు. విద్యార్థులు నేర్చుకొనే విధానం వేరువేరుగా ఉంటుంది. కాబట్టి వారి స్థాయి, ఆసక్తులకు, అనుగుణంగా వివిధ బోధనా పద్ధతులను అవలంబించాలి.

ఏ బోధనా పద్ధతిలోనైన ఈ క్రింది అంశాలు తప్పని సరిగా ఉండాలి. (పిల్లల విషయంలో)

1. పిల్లలను ఆలోచింపచేయాలి.

2. పిల్లలు చర్చిస్తూ ఉండాలి.

3. కృత్యములలో పాల్గొనే విధంగా ఉండాలి.

4. వారి వారి వైయుక్తిక బేధాలను అనుసరించి కృత్యాలను కేటాయించాలి.

5. పిల్లలను ప్రశ్నించుటకు ప్రోత్సహించాలి.

అన్ని సందర్భాలతో ఒకే రకమైన బోధనా పద్ధతి కాకుండ పాఠ్యాంశ స్వభావము, పాఠశాలలోని వనరులకు అనుగుణంగా బోధనా పద్ధతి అవలంబించాలి.

**పరిసరాలు మరియు క్షేత్ర పర్యటనల వినియోగం :**

మన పరిసరాలను, క్షేత్ర పర్యటనలను విషయబోధనకు ఉపయోగించుకోగలుగుతున్నాయా ?

| **చదవాలి, చదవాలి, చదివిన దాని కన్నా ఎక్కువ ప్రకృతి నుండి నేర్చుకోవాలి.** – గురజాడ. |
| --- |

విజ్ఞాన శాస్త్రము పాఠ్యపుస్తకాలలో తరగతి గదిలో మాత్రమే ఉండదు. పరిసరాలలో కనిపించే అనేక దృగ్విషయాలతో, సంఘటనలతో విజ్ఞాన శాస్త్ర అంశాలు ఇమిడి ఉంటాయి. కాబట్టి పరిసరాలను తరగతి గదికి, తరగతి గదిని పరిసరాలను తీసుకువెళ్ళాలి. విజ్ఞాన శాస్త్ర బోధన అనేది పరిసరాలపై పరిజ్ఞానాన్ని పెంచుకొని పరిసరాలను పర్యవేక్షిస్తేనే తన జీవన విధానం ద్వారా పరిసరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి.

- ఉదాహరణకు : ఆవరణ వ్యవస్థ, జీవ వైవిధ్యములపై అవగాహన కలిగించుటకు పరిసరాలలోని అంశాలను మరియు మన పాఠశాల ఆవరణలోని అంశాలను పరిశీలింప చేయవచ్చు. ఆవరణ వ్యవస్థ, జీవవైవిధ్యాలపై ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించగలము.

దీనిని బట్టి పరిసరాలకు పిల్లలను తీసుకు వెళ్ళకుండా విజ్ఞాన శాస్త్ర బోధన అనే నిష్ప్రయోజనమే.

**సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం – వినియోగం (ICT)**

| **సెల్‌ఫోన్ లేని జీవితాన్ని మనం ఊహించగలమా ?** |
| --- |

సమాధానం స్పష్టంగా 'లేదు' అని. అదేవిధంగా బోధనభ్యసన ప్రక్రియలో ICT పాత్ర అని వార్యతను కూడ మనం అంగీకరించవలసిందే. ICT ప్రతిభావంతమైన గుణాత్మకమైన బోధనకు దోహదపడుతుంది. తరగతి గదిలో వీడియోలు, 3డి చిత్రాలు, మరియు సమాచారాన్ని ఉపయోగించుకోవడం ద్వారా పిల్లలకు అమూర్త భావనలు (abstrect concepts) ను అర్థమయ్యేలా చేయవచ్చు. ఇంకా అందుబాటుతో, ఉన్న ఇంటర్ నెట్,

సోషల్ మీడియా, వెబ్‌సైట్స్‌ను బోధనలో వాడుకోవచ్చు. ఇందుకోసం టి.వి.లు, కంప్యూటర్‌లు వంటి దృశ్య, శ్రవణ పరికరాలను అందుబాటులో ఉంచాలి. టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా నూతన అంశాలను విద్యార్థులకు అందచేయవచ్చు

- ఉదాహరణకు : హృదయము మరియు చెవి పనిచేయుట గూర్చి వీడియోలను చూపించవచ్చును.

**ఫీడ్ బ్యాక్ (పరిపుష్టి)**

**మదింపు** (Asessment & feed back)

మదింపు అనేది అభ్యసనాన్ని మెరుగుపరచటానికీ పిల్లలు ఏమి నేర్చుకున్నారు ? ఎలా నేర్చుకున్నారు ? పిల్లల అవసరాలు ఏమిటి? పిల్లలకు ఎలాంటి సహకారము అందించాలి? పిల్లలకు ఎలాంటి సహకారము అందించాలి ? పిల్లల అభ్యసనాన్ని మెరుగుపరచటానికి ఏమి చేయాలి ? మొదలైన అంశాలను దృష్టిలో పెట్టుకొని బోధనాభ్యసన ప్రక్రియలో వైవిధ్యముతో కూడిన ప్రణాళికను రూపొందించుకోవాలి.

బోధనా ప్రక్రియలపై పునశ్చరణ చేసుకొని పాఠ్యాంశా స్వభావానికి అనుగుణంగా, పిల్లలు స్వభావానికి అనుగుణంగా బోధనాభ్యసన ప్రక్రియను నిర్వహించామా లేదా అని ఆలోచించుకోవాలి. మనం నిర్వహించిన కృత్యాలు, ప్రయోగాలు, ప్రాజెక్ట్ పనులు పిల్లల అభ్యసనానికి దోహదపడ్డామా ? లేదా? వాటిలో ఎటువంటి మార్పులు తీసుకురావాలి అనే విషయాలు తెలుసుకొనుటకు ఫీడ్ బ్యాక్ అవసరము.

**ప్రతి స్పందనలు : (Reflections)**

ఉపాధ్యాయులు బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించిన అనంతరము పిల్లలు అభ్యసనము ఎంత వరకు జరిగింది ? బోధనాభ్యసన నిర్వహణ ఎలా జరిగింది ? ఎలాంటి మార్పులు చోటు చేసుకోవాలి ? పిల్లల ప్రతిస్పందనలు ఎలా ఉన్నాయి. మనం అనుకున్నా విద్యా ప్రమాణాలు సాధించమా? అనే అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.

| |
|---|
| నాణ్యమైన బోధన కొరకు, ఉపాధ్యాయుడు ఎంత డబ్బు, కాలం కేటాయించ గలుగుతున్నాము? |

- మనం ఏమైన అనుబంధ గ్రంధాలు కొంటున్నామా ?
- ఆదర్శవంతమైన ఉపాధ్యాయులుగా గుర్తించబడుటకు మనం ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నామా ?
- మన వృత్తి నైపుణ్యానికి ఏ కొంచెం సమయానైన వినియోగిస్తున్నామా ?

ఈ ప్రశ్నలకు మనం జవాబు చెప్పుకోవాల్సి ఉంది.

## రెమిడియల్ టీచింగ్ :(Remedial teaching)

అభ్యసన ప్రక్రియలో భాగంగా చేసే మూల్యాంకనంలో (నిర్మాణాత్మక మూల్యాంకనం) పిల్లలు ఏఏ అంశాలలో వెనకబడి ఉన్నారు. వెనకబడడానికి కారణాలు ఏంటి అనే అంశాలను విశ్లేషించి పిల్లల స్థాయికి అనుగుణంగా ప్రత్యామ్నాయ పద్ధతులను, సామాగ్రిని వినియోగించి కృత్యాలు, ప్రయోగం నిర్వహించవలసి ఉంటుంది.

నూతన పాఠ్యపుస్తకాలు వచ్చి 2-4 సం॥లు అయ్యింది. వీటిని అవగాహన చేసుకొని, మనం మన బోధనపై పునః పరిశీలన చేసుకోవడానికి, గుణాత్మక బోధన వైపు అడుగులు వేయడానికి, ఇంతకంటే మంచి సమయం ఉందా ?




## నాణ్యమైన విద్యా - సూచికలు

- వార్షిక యూనిట్ పథకాలు రాసి ఉండాలి. వాటిలో బోధన వ్యూహాలు, టీచింగ్ నోట్స్, ప్రతిస్పందనలు, గుణాత్మకంగా రాసి ఉండాలి.
- ఉపాధ్యాయులు, ఉపన్యాస పద్ధతిలో వివరణ ఇచ్చే విధంగా బోధించడం కాకుండా కృత్యాలు, ప్రయోగాలు, ప్రాజెక్ట్లు, అన్వేషణ పరిశోధన పద్ధతిలో అభ్యసిస్తూ ఉండాలి.

- తరగతిలో పిల్లల్నీ జట్టుగా చేసి కృత్యాలు నిర్వహిస్తూ ఉండాలి. పిల్లలు జట్లలో ప్రశ్నిస్తూ, ఆలోచిస్తూ, చర్చిస్తు కృత్యాలు నిర్వహిస్తుండాలి.
- విద్యార్థులు స్వేచ్ఛగా ప్రశ్నిస్తూ ఉండాలి. స్వేచ్ఛగా తను భావాలను వ్యక్తీకరిస్తూ ఉండాలి. తరగతి గది ప్రక్రియల్లో వారి బాగస్వామ్యం ఉండాలి.
- పిల్లలను వారి భావాలను గౌరవించడం, వారిని ప్రోత్సహించడం వారి భావాలను అంగీకరించటం చేస్తుండాలి.
- ఉపాధ్యాయులు కుర్చీలో కూర్చోకుండా తరగతి గదిలో నలుమూలలా తిరుగుతూ విద్యార్థుల పనిని పరిశీలిస్తూ, సహకరిస్తూ, సలహాలిస్తూ ఉండాలి.
- ఉపాధ్యాయులు నల్లబల్లపై ముఖ్యాంశాలు రాసి చర్చించాలి. నల్లబల్లను సమర్థవంతంగా వినియోగిస్తుండాలి.
- పాఠ్యాంశాలను విద్యార్థులు దైనందిన జీవితాలను అనుసంధానం చేయాలి. వీలైనన్ని ఉదాహరణలివ్వాలి.
- విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో గుర్తించి వారి స్థాయికి అనుగుణంగా బోధనభ్యసన ప్రక్రియను నిర్వహించుట.

××××

## మాదిరి పీరియడ్ బోధన (సోపానాలతో)

**పాఠం పేరు** : రసాయన చర్యలు – సమీకరణాలు

**తరగతి** : 10వ తరగతి

**పీరియడ్** : 3

**సాధించాల్సిన విద్యా ప్రమాణాలు :** రసాయన చర్యను సులభంగా రాసే విధానం గురించి తమ అభిప్రాయాలు వెలిబుచ్చుతారు. సొంతంగా రాస్తారు.

**విషయావగాహన :** సమీకరణాలు రాసే పద్ధతిని అవగాహన చేసుకుంటారు.

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| I<br>1. పలకరింపు<br>2. శోధనాత్మక ప్రశ్నలు<br>3. పాఠంపేరు చెప్పడం | | 1) చప్పట్ల రీతిలో మరో మార్పు<br>2) నిన్నటి పీరియడ్‌ల మనం ఏమేమి కృత్యాలు చేసాం?<br>3) పొడి సున్నానికి నీటిని కలిపినప్పుడు ఉష్ణం విడుదలైనది. రంగులేని కొత్త ద్రావణం ఏర్పడింది. జింక్ ముక్కలకు హైడ్రోక్లోరిక్ ఆమ్లం కలిపినప్పుడు హైడ్రోజన్ వాయువు విడుదల అయింది.<br>4) జింక్ ముక్కలకు హైడ్రోక్లోరిక్ ఆమ్లం కలిపినప్పుడు హైడ్రోజన్ వాయువు విడుదల అయింది. | | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | 5) మీరు చెప్పిన వాక్యాలను అర్థవంతంగా, క్లుప్తంగా, ఏ విధంగా చెప్పగలరు?<br>6) విద్యార్థులు తమకు తెలిసిన/ఊహించిన విధానాలు చెప్పడానికి ప్రయత్నిస్తారు.<br>7) ఈ రోజు మనం రసాయన సమీకరణాలు అనే పాఠంలో దీనిని గురించి తెలుసుకుంటాము. | రసాయన సమీకరణాలు | |
| II పాఠం చదవడం | | 1) మీ పాఠ్యపుస్తకంలోని 22, 23, 24 పేజీలను చదవండి. ఇందులోని అర్థంకాని పదాలను గుర్తించండి.<br>2) పదాలను, భావాలను జట్లలో చర్చించండి.<br>3) పేజీ నంబరు 22, 23, 24<br>(ఉపాధ్యాయుడు విద్యార్థులు రాసిన పదాలను, భావనలను బోర్డు మీద రాసి వివరించాలి.) | • కాల్షియం ఆక్సైడు, క్రియాజనకాలు, క్రియాజన్యాలు, సమ్మేళనము, సాంకేతికం, ఫార్ములా, మూలకాలు, పరమాణువులు, తుల్యం, తుల్య సమీకరణం, సాంకేతిక ప్రమాణాలు, అయాన్, ఫార్ములా యూనిట్ | పాఠ్య పుస్తకము |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| III కృత్యాల నిర్వహణ భావాల అవగాహన | | 1) కాల్షియం ఆక్సైడ్‌కు నీరు కలిపిన ఏర్పడిన ద్రావణాన్ని కాల్షియం ఆక్సైడు అంటారు.<br>2) దీనిలో కాల్షియం ఆక్సైడ్, నీరులను క్రయాజనకాలని, కాల్షియం హైడ్రాక్సైడ్‌ను క్రియాజనకాలని వాటిని సూక్ష్మ రూపంలో రాస్తాము.<br>క్రియాజనకాలు → క్రియజన్యాలు<br>కాల్షియం ఆక్సైడ్ + నీరు→కాల్షియం ఆక్సైడ్. దీనిని సంకేతాలనుపయోగించి రాస్తాము. $Cao + H_2o \rightarrow Ca(oH)_2$<br>3) జింక్ లోహాన్ని హైడ్రోక్లోరిక్ ఆమ్లంతో కలిపిన జింక్ క్లోరైడ్ మరియు హైడ్రోజన్ వాయువు విడుదల అవుతుంది.<br>4) అలాగే సోడియం సల్ఫేట్ బేరియం క్లోరైడ్ ద్రావణం కలిపిన తెల్లని బేరియాసల్ఫేట్ అవక్షేపం మరియు సోడియం క్లోరైడ్ ఏర్పడుతుంది.<br>5) పై చర్యలలో ఏర్పడిన $Ca(oH)_2$, $ZnCl_2$, $Baso_4$, $NaCl$ లను సమ్మేళనములు | • కాల్షియం ఆక్సైడ్ + నీరు→ కాల్షియం హైడ్రాక్సైడ్<br>$Cao + H_2o \rightarrow Ca(oH)_2$<br>$Zn + 2\ HCl \rightarrow ZnCl_2 + H_2$<br>$NaSo_4 + BaCl_2 \rightarrow Baso_4 + Nacl$<br>రెండు లేదా అంతకన్నా ఎక్కువ మూలకాలు గల ఒక రసాయన పదార్థాన్ని సమ్మేలనం అంటారు. | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | రసాయన చర్యలను తుల్యం చేయటం : | అంటారు. (దీనిలో రెండు కన్నా ఎక్కువ మూలకాలు కలవు.)<br>6) రసాయన చర్యలో క్రియాజనకాలు, క్రియాజన్యాల మూలకాలు సమానంగా ఉన్నాయా? దీనిని సమానం చేయటాన్ని తుల్యం చేయటం అంటారు. | | |
| | – ద్రవ్యనిత్యత్వ నియమాన్ని వివరించాలి.<br>– తుల్య సమీకరణంను వివరించాలి.<br>– సాంకేతిక ప్రమాణాన్ని వివరించాలి.<br>– ఫార్ములా యూనిట్‌ని వివరించాలి. | ఫార్ములా యూనిట్, పరమాణువు అయాన్ లేదా అణువు కావచ్చు. | • ఒక రసాయన చర్యలోపాల్గొనే పదార్థాల మొత్తం ద్రవ్యరాశి, చర్యకు ముందు, తర్వాత కూడా సమానంగా ఉంటుంది.<br>• క్రియాజనకాలవైపు గల మూలక పరమాణువుల సంఖ్య, క్రియా-జన్యాల వైపగల పరమాణువుల సంఖ్యను సమానంగా ఉండాలి.<br>$Na^+$ – అయాన్, $Cl^-$ – అయాన్<br>$NaCl$ – ఫార్ములా యూనిట్ | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| IV ప్రదర్శన చర్చ | | | 1) రసాయన సమీకరణాన్ని ఎందుకు తుల్యం చేయాలి?<br>2) రెండు క్రియాజనకాలు, ఒక క్రియాజన్యాన్ని ఏర్పరిస్తే ఆ చర్యను ఎలా రాస్తారు? | |
| V మూల్యాం-కనం | 1) సూక్ష్మరూపంలో, పద సమీకరణంలో సమీకరణం రాయడం.<br>2) సంకేతాలను ఉప-యోగించి రసాయన సమీకరణ రాయడం.<br>3) రసాయన చర్యలను తుల్యం చేయడం. | - క్రింది సమీకరణాలను తుల్యం చేయండి. పాఠ్యపుస్తకం పేజి నంబరు. 42-ప్రశ్న-2,3,4, పేజి నంబరు. 43 - ప్రశ్న-16, 17 లను పిల్లలు చేసేటట్లు చూడండి. | | |
| తర్వాతి పీరియడ్‌కు సూచనలు : | | 1) పాఠ్యపుస్తకం పేజి-24, 25, 26, 27లను చదువుకొని రండి.<br>2) వాటిలోని ముఖ్యమైన పదాలను భావనలను గుర్తించండి. | పాఠ్యపుస్తకం పేజి-24, 25, 26, 27. | రసాయన సమీకరణం అదనపు సమాచారం చార్టు తయారీ. |

## మాదిరి పీరియడ్ బోధన (సోపానాలతో)

**పాఠం పేరు** : రసాయన చర్యలు – సమీకరణాలు

**తరగతి** : 10వ తరగతి

**పీరియడ్** : 4

**సాధించాల్సిన విద్యా ప్రమాణాలు : 1. విషయావగాహన :** రసాయన సమీకరణాలను తుల్యం చేయగలుగుతారు.

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| I<br>1. పలకరింపు<br><br>2. శోధనాత్మక ప్రశ్నలు<br><br>3. పాఠంపేరు చెప్పడం | ఈ రోజు మనం రసాయన సమీ-కరణాలను తుల్యం చేయుట గురించి తెలుసుకుందాం. | 1) చప్పట్ల రీతిలో మరొక మార్పుతో పలకరించండి.<br>2) నిన్నటి పీరియడ్‌లో మనం రసాయన చర్యలో పాల్గొనే, ఉత్పత్తి అయ్యే పదార్థాలను ఏమని పిలిచాము?<br>3) ద్రవ్యనిత్యత్వ నియమం దేనిని తెలియ చేస్తుంది?<br>4) చర్యకు ముందు తర్వాత పదార్థాల ద్రవ్యరాశి సమానంగా లేకపోతే ఏమౌతుంది?<br>5) క్రియాజనాల, క్రియాజన్యాలలోని మూలకాల గుణకాలు సమానం ఎందుకు చేయాలి? | • క్రియాజనకాలు, క్రియాజన్యాలు<br>• ఒక రసాయన చర్యలో పాల్గొనే పదార్థాల ద్రవ్యరాశి, చర్యకు ముందు, తరువాత కూడా సమానంగా ఉండాలి.<br>• రసాయన చర్య ద్రవ్యనిత్యత్వ నియమాన్ని పాటించాలి.<br>• రసాయన సమీకరణాలను తుల్యం చేయుట. | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| II పాఠం చదవడం | | 1) మీ పాఠ్యపుస్తకంలోని పేజి నంబరు 24, 25, 26, 27, 28, 29, 30 పేజిలను చదవండి. అర్థంకాని పదాలను గుర్తించండి.<br>2) పదాలను భావాలను జట్లలలో చర్చించండి.<br>(ఉపాధ్యాయుడు, విద్యార్థులు రాసిన పదాలను, భావనలను బోర్డు మీద రాసి వివరించాలి.) | • గుణకం, కనిష్ట పూర్ణాంకాలు, దహన చర్య, అణుఫార్ములా, యత్నదోష పద్ధతి, భౌతికస్థితి, అవక్షేపం, జలద్రావణం, ఉష్ణగ్రాహక చర్య, ఉష్ణమోచక చర్య, సాపేక్ష ద్రవ్యరాశి, మోలార్ నిష్పత్తి, STP, అవగాడ్రో సంఖ్య. | |
| III కృత్యాల నిర్వహణ భావాల అవగాహన | - సోపానాల అనుగుణంగా సమీకరణాన్ని తుల్యం చేయడం. | 1) $H_2 + O_2 \rightarrow H_2O$ లో ఏం గమనించారు. $H_2$-హైడ్రోజన్, $O_2$-ఆక్సిజన్‌ను మరియు $H_2O$ నీటి యొక్క సంకేతాలను తెలుపుతున్నవి.<br>2) $H_2$ ముందు 2 గుణకంగా, $H_2O$ ముందు 2ను గుణకంగా ఎందుకు ఉంచాలి?<br>3) ప్రక్క సమీకరణంలోని క్రియాజనకాల, క్రియాజన్యాల గుణకాలన్ని కనిష్ఠ పూర్ణ సంఖ్యలేనా? చర్చించండి. | 1) $H_2 + O_2 \rightarrow H_2O$<br>2) $2H_2 + O_2 \rightarrow 2H_2O$ | |

<table>
<tr><th>సోపానాలు<br>(1)</th><th>బోధనాంశాలు<br>(2)</th><th>బోధనాభ్యసన కృత్యాలు<br>(3)</th><th>నల్లబల్ల పని<br>(4)</th><th>బోధనోపకరణాలు<br>(5)</th></tr>
<tr><td></td><td></td><td>– ఇప్పుడు ప్రోపేన్ $C_3H_8$ ను ఆక్సిజన్ సమక్షంలో మండించినప్పుడు జరిగిన రసాయన చర్యకు తుల్య సమీకరణం రాసే ప్రయత్నం చేద్దాం!<br>1) ప్రాథమిక సమీకరణం రాయండి. ఎడమవైపు కార్బన్‌లు ఎన్ని? కుడివైపు ఎన్ని?<br>2) హైడ్రోజన్ పరమాణువులను తుల్యం చేయగలరా?<br>3) చివరగా మిగిలిన $O_2$ పరమాణువులను తుల్యం చేయండి.</td><td>• అణుఫార్ములాలు మాత్రమే ఉన్న తుల్యం చేయని రసాయన సమీకరణంను 'ప్రాథమిక సమీకరణం' అంటారు.<br>$C_3H_8 + O_2 \rightarrow CO_2 + H_2O$<br><table><tr><th rowspan="2">మూలకం</th><th colspan="2">అణువుల సంఖ్య</th></tr><tr><th>ఎడమవైపు</th><th>కుడివైపు</th></tr><tr><td></td><td>3</td><td>3</td></tr><tr><td></td><td>8</td><td>8</td></tr><tr><td></td><td>10</td><td>10</td></tr></table>1) $C_3H_8 + O_2 \rightarrow 3\ CO_2 + H_2O$<br>2) $C_3H_8 + O_2 \rightarrow 3\ CO_2 + 4\ H_2O$<br>3) $C_3H_8 + SO_2 \rightarrow 3\ CO_2 + 4\ H_2O$</td><td></td></tr>
<tr><td>IV ప్రదర్శన చర్చ</td><td></td><td>1) రసాయన చర్యలను తుల్యం చేయడం వలన మనకు ఏమి తెలుస్తాయి? చర్చించండి.<br>2) రసాయన సమీకరణంలో అదనపు సమాచారం.</td><td>• భౌతిక స్థితిలో 1) ఘనంను (ఘ) అని ద్రవంను (ద), వాయువును (వా), జలద్రావణాన్ని (జ.ద్రా), అవక్షేపాన్ని ↓, వాయువును ↑, వేడిని అదించినప్పుడు $\Delta$ □(+Q),</td><td></td></tr>
</table>

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | | (-Q) లను ఉష్ణగ్రాహక, ఉష్ణమోచక చర్యలను సూక్ష్మ గుర్తులుగా రాస్తాం.<br>$6CO_{2(\text{వా})} + 6H_2O_{(\text{ద్ర})} \xrightarrow[\text{క్లోరోఫిల్}]{\text{సూర్యకాంతి}} C_6H_{12}O_{6(\text{ఘ})} + 6O_2\uparrow$<br>• క్రియాజనకాలు, క్రియాజన్యాలు, సమీకరణాలు వాటి స్థితులు, ఏర్పడిన కొత్త పదార్థాల భౌతిక లక్షణాలు, చర్యలో పాల్గొన్న పదార్థాలలో గల మూలకాలు, వాటి పరమాణు సంఖ్యలు. | |
| V ముగింపు | | 1) పై చర్చ నుండి, రసాయనిక చర్యను సూక్ష్మరూపంలో రాయడంను రసాయనిక సమీకరణము అంటారు. ఈ సమీకరణంలో క్రియాజనకాలు కలిసి క్రియాజన్యాలు ఏర్పడతాయి.<br>2) ద్రవ్యనిత్యత్వ నియమం ప్రకారం రసాయన చర్యకు ముందు తర్వాత కూడా పదార్థాల ద్రవ్యరాశి సమానంగా ఉండాలి. దీని కోసం రసాయన సమీకరణంను తుల్యం చేస్తాము. తుల్యం చేయుటకు యత్నదోష పద్ధతిని పాటించి | | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | సమీకరణములో కుడివైపు, ఎడమవైపు సమాన సంఖ్యలో మూలకాల గుణకాలను సరిచేయాలి. రసాయన సమీకరణము ద్వారా ఆ చర్యలో పాల్గొన్న పదార్థాల భౌతిక స్థితి, ఉష్ణోగ్రత మార్పులు, వాయువులు వెలువడటం అవక్షేపాలు ఏర్పడటం చూస్తాము. | | |
| VI మూల్యాం-కనం | | 1) రసాయన సమీకరణంలో గల పదార్థాలను ఏ విధంగా విభజించవచ్చు?<br>2) రసాయన చర్యలను ఎందుకు తుల్యం చేయాలి.<br>3) రసాయన చర్యలను తుల్యం చేయడం వలన మనకు ఏయో అంశాలు తెలుస్తాయి? నివేదిక రాయండి. | 1) క్రియాజనకాలు–క్రియాజన్యాలు<br>2) ద్రవ్యరాశినిత్యత్వ నియమం ప్రకారం చర్య తరువాత చర్యకు ముందు ఒకే సంఖ్యలో పరమాణువు ఉండేందుకు. | |
| తర్వాతి పీరియడ్ | | 1) తదుపరి తరగతికి తయారికోసం పాఠ్యపుస్తకంలోని పేజి 30,31 చదివి, అర్థంకాని పదాలను నోట్ చేసుకోండి.<br>2) ప్రయోగాలు, కృత్యాలు నిర్వహించడానికి వనరులు సేకరించండి. | – పాఠ్యపుస్తకంలోని పేజి 30, 31 చదువుకుని రావాలి. | 1. మెగ్నిషియం రిబ్బరు 2. సారాయి దీపం, 3. Cao, బీకరు, నీరు, 4. బుకో-సన్ బర్నరు, 5. అగ్గిపుల్ల, లెడ్‌నైట్రేట్, 6. రిటార్ట్ స్టాండ్, క్లాంపు పరీక్ష నాళిక, గాజు జాడీ, రబ్బరు టూబు. |

# మాదిరి పీరియడ్ బోధన (సోపానాలతో)

**పాఠం పేరు** : రసాయన చర్యలు – సమీకరణాలు

**తరగతి** : 10వ తరగతి

**పీరియడ్** : 5

**సాధించాల్సిన విద్యా ప్రమాణాలు :**

**విషయావగాహన :** 1. రసాయన చర్యలలోని రకాలు గురించి తెలుసుకుంటారు.

2. రసాయన చర్యలలోని క్రియాజనకాలు, క్రియాజన్యాలను తెలిపితే అది ఏ రకపు రసాయన చర్య అవుతుందో చెప్పగలరు.

3. రసాయన చర్యలను వర్గీకరించిన విధానాన్ని వివరించగలరు.

4. 4 రకాల రసాయన చర్యలకు ఉదాహరణలివ్వగలరు.

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| I ఉపోద్ఘాతం<br>1. పలకరింపు<br>2. శోధనాత్మక ప్రశ్నలు | | చప్పట్లు కొట్టించడటంలో రీతి మార్చటం.<br>1) ఉష్ణమోచక చర్య అంటే ఏమిటి?<br>2) ఉష్ణగ్రాహక చర్య అంటే ఏమిటి?<br>3) పైకి చూపిన బాణం గుర్తు (↑) కిందకు చూపిన బాణం గుర్తు (↓) లకు గల తేడా ఏమిటి?<br>4) రసాయనిక సమీకరణం నుండి ఏ సంబంధాలను తెల్సుకున్నావు? | | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | 5) ద్రవ్యనిత్యంత నియమమును వివరించండి.<br>6) రసాయనిక మార్పుకు, రసాయనిక చర్యకు ఏమైన తేడా ఉందా?<br>– మనం ఈ రోజు రసాయనిక చర్యలు – రకాలు గురించి తెలుసుకుందాం. | రసాయనిక చర్యలు – రకాలు. | |
| II పాఠం చదవడం | | – విద్యార్థులు పేజి నంబరు 30 నుండి పేజి నంబరు 32 కృత్యం 4, 5 మరియు 6ను మౌనపఠనం చేయడం.<br>1) ఇందులో అర్థంకాని పదాలు, భావనలు గుర్తించడం.<br>2) జట్లలలో చర్చించడం.<br>3) ఉపాధ్యాయుడు వివరించడం. | – విద్యార్థులు చెప్పిన పదాలు బోర్డు మీద వ్రాయటం<br>– రసాయన బంధం, రసాయనిక సంయోగం<br>– ద్రవ్యనిత్యంత నియమము | |
| IIIకృత్యాల నర్వాహణ భావనల అవగాహన | రసాయన సంయోగం<br>– ఒక రసాయన చర్యలో రెండు లేదా అంత– కన్నా ఎక్కువ క్రియా– జనకాలు చర్య జరిపి ఒకే ఒక క్రియా– | **కృత్యం 4 :** ఈ కృత్యాన్ని ఉపాధ్యాయుని సమక్షంల చేయండి.<br>• సుమారు 3 సెం.మి.లు పొడవు గల మెగ్నీషియం రిబ్బన్ తీసుకోండి.<br>• మెగ్నీషియం రిబ్బన్‌ను గరుకు కాగితంతో బాగా రుద్దండి. | | 1. మెగ్నీషియం రిబ్బన్<br>2. గరుకు కాగితం<br>3. పట్టకారు<br>4. సారదీపం<br>5. అగ్గిపెట్టె |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | జన్యాన్ని ఏర్పరచడాన్ని 'రసాయనిక సంయోగం' అంటారు. | • పట్టకారు సహాయంతో మెగ్నీషియం రిబ్బన్‌ను ఒక చివర పెట్టుకోండి.<br>• రిబ్బన్ చివరను సారదీపంపైన ఉంచి మండించండి.<br>– పై కృత్యంలో ఏవేమి మార్పులను గమనించారు?<br>• మండించాక ముందు మెగ్నీషియం రిబ్బన్ రంగు ఏమిటి.<br>విద్యార్థి : తెలుపు రంగు<br>• మెగ్నీషియం రిబ్బన్ ఆక్సిజన్‌లో మండినప్పుడు మీరు ఏమి గమనించారు.<br>విద్యార్థి : మెరిమెట్లు గొలిపే కాంతిని ఇవ్వడమేకాక మొత్తం తెల్లని బూడిదగా మారుతుంది.<br>• పై కృత్యానికి రసాయనిక సమీకరణాన్ని వ్రాయండి.<br>– విద్యార్థి : $2\,Mg_{(ఘ)} + O_{2(వా)} \longrightarrow 2\,Mgo$<br>ఇందులో క్రియాజనకాలు ఏవి? మరియు క్రియాజన్యాలు ఏవి? | తెలుపు రంగు<br>• మెగ్నీషియం రిబ్బన్ ఆక్సిజన్‌లో మండినప్పుడు మిరుమెట్లు గొలిపే కాంతిని ఇవ్వడమేకాక మొత్తం తెల్లని బూడిదగా మారుతుంఇది.<br>$2\,Mg_{(ఘ)} + O_{2(వా)} \longrightarrow 2\,Mgo_{(ఘ)}$<br>మెగ్నీషియం ఆక్సిజన్ మెగ్నీషియం ఆక్సైడ్ | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | – విద్యార్థి : క్రియజనకాలు Mg మరియు $O_2$; క్రియాజన్యాలు–Mgo<br>– నిర్ధారణ : ఒక రసాయన చర్యలో రెండు లేదా అంతకన్నా ఎక్కువ క్రియాజనకాలు చర్య జరిపి ఒకే ఒక క్రియాజన్యాన్ని ఏర్పరిచాయి.<br>రసాయున సంయోగ చర్యలను మరికొన్నింటి గూర్చి చర్చించటం.<br>• *బొగ్గును మండిచడం :* బొగ్గు గాలిలో ఉన్న ఆక్సిజన్‌తో మండి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తుంది.<br>• *తడిసున్నాన్ని తయారు చేయడం :* పొడి సున్నానికి నీటిని కలిపి తడిసున్నం తయారు చేయడం.<br>• ఈ చర్యలో ఉష్ణం విడుదల అవుతుంది కనుక ఇది ఏ రకమైన చర్య అని చెప్పవచ్చు?<br>విద్యార్థి : ఉష్ణమోచక చర్య | క్రియాజన్యాలు - Mgo<br>మెగ్నీషియం ఆక్సైడ్ అనే కొత్త పదార్థం ఏర్పడుతుంది.<br>రసాయనిక సంయోగం :<br>రసాయనిక చర్యలో 2 లేదా అంత కన్నా ఎక్కువ క్రియాజనకాలు జరిపి ఒకే క్రియాజన్యాన్ని ఏర్పరుస్తాయి. | $C + O_2 \rightarrow Co_2 \uparrow$<br>ఘ వా + Q ఉష్ణశక్తి<br>$Cao + H_2O \rightarrow Cao\ (H)_2$<br>ఘ ద్రా జద్రా<br>+ Q ఉష్ణశక్తి<br>ఉష్ణమోచక చర్య |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | సున్నంతో వెల్లవేసిన గోడలు మెరుస్తూ ఉంటాయి.<br>రసాయన వియోగం శక్తిని సమకూరిస్తేనే క్రియాజనకాలు, క్రియాజన్యాలుగా మారుతాయి. | – ఈ తడి సున్నాన్ని ఎక్కడ ఉపయోగిస్తారు?<br>– విద్యార్థి : గొడలకు వేయడానికి ఉపయోగిస్తారు.<br>– వివరణ : కాలిషియం హైడ్రాక్సైడ్ (తడిసున్నం) గాలిలో గల కార్బన్ డై ఆక్సైడ్‌తో చర్య జరిపి తెల్లని కాల్షియం కార్బోనేట్ పొర ఏర్పరుస్తుంది. అందువలనే సున్నంతో వెల్లవేసిన గోడలు మెరుస్తూ ఉంటాయి.<br>ఇందులో జరిగే చర్యను తెలపండి.<br>**కృత్యం 5 :–**<br>– 2 గ్రాములలో $CaCo_3$ (సున్నపు రాయి) పరీక్ష నాళికలో తీసుకోండి.<br>– సారదీపంతోకాని, బున్సన్ బర్నర్‌తో గానీ పరీక్షనాళికను వేడి చేయండి.<br>పరీక్ష : మండుతున్న అగ్గిపుల్లను పరీక్ష నాళిక మూతి దగ్గర ఉంచండి. మీరు ఏమి చూస్తారు. | $CaCo_3$ – క్యాలిషియం కార్బోనేట్<br>$Ca(OH)_2 + Co_2 \rightarrow CaCo_3 + H_2O$<br>(జ.ద్రా) (వా) (ఘ) (ద్రా) | సున్నపురాయి పరీక్ష నాళికలు<br>సారాదీవం లేదా బున్‌సెన్ బర్నర్ స్టాండ్, ఒంటి రంధ్రం గల రబ్బరు బిరడ, వాయువాహిక నాళం, క్లాంప్ |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | విద్యార్థి : అగ్గిపుల్ల టప్ మని శబ్దంతో ఆరిపోతుంది.<br>వివరణ : అగ్గిపుల్ల ఆరిపోవడానికి కారణం. కాల్షియం కార్బోనేట్‌ను వేడి చేసినప్పుడు అది కాల్షియం ఆక్సైడ్‌గాను, కార్బన్ డై ఆక్సైడ్ గాను విడిపోతుంది.<br>పదార్థాలు వేడిచేయుట వలన పదార్థాలు వినియోగం చెందుతాయి. | $\underset{(ఘ)}{CaCo_3} \xrightarrow[\text{సున్నం}]{\text{ఉష్ణం}} \underset{(ఘ)}{Cao} + Co_2\uparrow$<br>- వేడి చేయుట వలన పదార్థాలు వియోగం చెందినట్లయితే ఆ చరకాలను ఉష్ణ వియోగ చరకాలు అంటాం. (Thermal decomposition) | |
| IV ప్రదర్శన చర్చ | ఉష్ణవియోగ చర్య ప్రయోగము | - ప్రయోగము : ఉద్దేశము : ఉష్ణవియోగ చర్య పరికరాలు : 1) స్టాండ్ 2) క్లాంప్ 3) బాయిలింగ్ పరీక్ష నాళిక (Boiling Test Tubes) 4) వాయువాహక నాళం 5) వాయు సంగ్రహణ జాడి 6) బున్‌సెన్ బర్నర్/సారదీపం<br>పదార్థాలు : లెడ్ నైట్రేట్<br>పద్ధతి : 1) పరికరాల అమరిక<br>• 2.9 గ్రాముల లెడ్‌నైట్రేట్ పౌడర్‌ను బాయిలింగ్ పరీక్ష నాళికలో తీసుకొనటం. | పరికరాల అమరిక పటం గీయాలి | పరికరాలు : 1) స్టాండ్ 2) క్లాంప్ 3) బాయి-లింగ్ పరీక్ష నాళిక 5) వాయు సంగ్రహణ జాడి.<br>లేడ్ నైట్రేట్ |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | • ఒంటి రంధ్రం బిరడాను బాయిలింగ్ పరీక్షనాళికకు బిగించి దానికి వాయు వాహక నాళం అమర్చాలి.<br>• బాయిలింగ్ పరీక్ష నాళికని స్టాండ్ క్లాంప్‌కు బిగించాలి.<br>• వాయువాహక నాళంను నీటి జాడిలో ఉంచాలి.<br>2) చేయవలసిన పని :<br>బున్‌సెన్ బర్నర్‌తో పరీక్షనాళికను వేడి చేయుము.<br>విద్యార్థులు : 1) పరీక్ష నాళికలో గోధుమ రంగులో వాయువు వెలువడుతుంది.<br>విద్యార్థి : నీటి జాడిలో గాలి బుడగలు ఏర్పడుతున్నాయి.<br>రసాయనిక సమీకరణం :<br>$2Pb(NO_3) \xrightarrow{\text{ఉష్ణం}} 2PbO_{(\text{ఘ})} + 4\ NO_2 + O_{2(\text{వా})}$<br>లెడ్‌నైట్రేట్ → లెడ్‌ఆక్సైడ్ + నైట్రోజన్ డైయాక్సైడ్ + ఆక్సిజన్ | పరీక్షనాళికలో గోధుమ రంగు వాయువు వెలువడుతుంది.<br>నీటిలో గాలి బుడగలు రావటం.<br>$2Pb(NO_3) \xrightarrow{\text{ఉష్ణం}} 2PbO + 4NO_2 + O_2$ | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | రికార్డులో నమోదు, నిర్ధారణ :<br>- లెడ్‌నైట్రేట్‌ను వేడి చేసినప్పుడు అది లెడ్ఆక్సైడ్, ఆక్సిజన్ మరియు నైట్రోజన్ ఆక్సైడ్‌లుగా విడిపోతుంది. | - గోధుమరంగు వాయువు నైట్రోజన్ డైఆక్సైడ్ ($NO_2$) ↑ | |
| V ముగింపు | - రసాయన సంయోగము మరియు రసాయన వియోగం | - విద్యార్థులు సొంతపదాలలో వ్రాస్తారు.<br>1) రసాయన సంయోగము అంటే ఏమిటి?<br>2) రసాయన సంయోగానికి కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.<br>3) రసాయన వియోగం అంటే ఏమిటి?<br>4) రసాయన వియోగానికి కొన్ని ఉదాహరణలు ఇవ్వండి. | | |
| VI మూల్యాంకనం | | 1) మీరు రసాయన సంయోగమును నిత్యజీవితంలో ఎక్కడెక్కడ పరిశీలిస్తారు?<br>2) కంపోస్ట్ ఎరువు ఏర్పడడం, బయోగ్యాస్ ప్లాంట్‌లో జరిగే చర్య ఏ రకపు చర్యలు? | | |
| మరుసటి రోజు పీరియడ్‌కు తయారి | | - విద్యార్థులను పేజి నంబరు 33, 34ను చదవమనడం. | | పరికరాలు : ప్లాస్టిక్ మగ్గు, రబ్బర్ కార్కులు, పరీక్షనాళికలు, ఎలక్ట్రోడ్‌లు, 9V బ్యాటరీలు, సిల్వర్‌బ్రోమైడ్, వాచ్‌గ్లాస్ మొ॥వి సంసిద్ధం చేసుకోవడం. |

## మాదిరి పీరియడ్ బోధన (సోపానాలతో)

**పాఠం పేరు** : రసాయన చర్యలు - సమీకరణాలు

**తరగతి** : 10వ తరగతి

**పీరియడ్** : 6

**సాధించాల్సిన విద్యా ప్రమాణాలు :**

**విషయావగాహన :**

1. "రసాయన స్థానభ్రంశం"ను సొంత మాటలలో వివరించగలరు.
2. స్థానభ్రంశ చర్యలకు ఉదాహరణలు ఇవ్వగలరు.
3. ద్వంద్వ వియోగ చర్యలకు ఉదాహరణలు ఇవ్వగలరు.
4. ద్వంద్వ వియోగ చర్యను నిర్వచించగలరు.

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| I ఉపోద్ఘాతం<br>1. పలకరింపు<br>2. శోధనాత్మక ప్రశ్నలు<br>3. పాఠం పేరు చెప్పడం | | ఖాళీలను పూరింపుము.<br>1) $CaCO_{3(ఘ)} \xrightarrow{ఉష్ణం}$ _____ + ______<br>(సున్నపురాయి)<br>2) $Ca(OH)_{2(జ.ద్రా)} + CO_{2(వా)} \longrightarrow$ _____ + _____<br>3) _____ + $O_2 \longrightarrow 2\ Mgo$<br>4) _____ $\xrightarrow{విద్యుత్ విశ్లేషణ} 2H_{2(వా)}$ +<br>5) ఒక వస్తువు ఒక స్థానం నుంచి మరియొక స్థానానికి మారడాన్ని ఏమంటారు? | 1) $CaCO_{3(ఘ)} \xrightarrow{ఉష్ణం}$ _____ + ______<br>2) $Ca(OH)_{2(జ.ద్రా)} + CO_2\uparrow \longrightarrow$ _____ + _____<br>3) _____ + $O_2 \longrightarrow 2\ Mgo$<br>4) _____ $\xrightarrow{విద్యుత్ విశ్లేషణ} 2H_{2(}\uparrow$ + _____ | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | 6) $Fe_2O_3 + 2Al \rightarrow 2\ Fe + Al_2O_3$ ఇందులో జరిగిన మార్పు ఏమిటి?<br>– రసాయన స్థానభ్రంశం, రసాయన ద్వంద్వ వియోగం. | – విద్యార్థుల నుండి వచ్చిన సమాధానాలు వ్రాస్తారు.<br>– రసాయన స్థానభ్రంశం రసాయన ద్వంద్వ వియోగం. | |
| II పాఠం చదవడం | | 1) విద్యార్థులు పాఠం చదవడం, అర్థంకాని పదాలు, భావనలు గుర్తించడం. | (విద్యార్థులు చెప్పిన పదాలు నల్లబల్ల పై వ్రాయటం.)<br>స్థానభ్రంశం, చర్యాశీలత | |
| IIIకృత్యాల నిర్వాహణ భావనల అవగాహణ | రసాయన స్థానభ్రంశం :<br>– స్థానభ్రంశ చర్యలో ఒక సమ్మేళనంలోని ఒక మూలకం మరొక మూలకాన్ని స్థాన-భ్రంశం చెందించి దాని స్థానంలోకి ఇది వస్తుంది. | ఎ గ్రూపు విద్యార్థులతో కృత్యం చేయించటం.<br>• 1 గ్రా జింక్ పొడిని ఒక శాంకవ కుప్పెలో తీసుకోవాలి.<br>• శాంకవ కుప్పెలోని జింక్ పొడికి నిదానంగా సజల హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని కలపండి.<br>• ఒక రబ్బరు బెలూన్‌ను తీసుకొని ఆ శాంకవ కుప్పె మూతికి తగిలించండి.<br>• శాంకవ కుప్పెలో మరియు రబ్బరు బెలూన్‌లోని మార్పులను నిశితంగా పరిశీలించండి. దీనిలో ఏమి గమనించారు? | | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | • శాంకవ కుప్పెలోని ద్రావణంలో బుడగల ద్రావణంలో వాయువు వెలువడుతుంది.<br>• బెలూన్ పెద్దగా ఉబ్బడం.<br>• అది ఏ వాయువు అయివుంటుంది?<br>విద్యార్థులు : హైడ్రోజన్ వాయువు.<br>• శాంకవ కుప్పెలో సజల HC*l* బదులుగా సజల సల్ఫ్యూరిక్ ఆమ్లము తీసుకుంటే ఏ వాయువు విడుదలౌతుంది.<br>– పై చర్యల యొక్క సమీకరణాలు వ్రాయండి.<br>$Zn_{(\text{ఘ})} + 2\,HCl_{(\text{జ.ద్రా})} \rightarrow ZnCl_{2(\text{జ.ద్రా})} + H_2$<br>$Zn_{(\text{ఘ})} + H_2SO_{4(\text{జ.ద్రా})} \rightarrow ZnSO_{4(\text{జ.ద్రా})} + H_2$<br>– పైన జరిగిన చర్యలోని ఆమ్లాల నుండి ఏ వాయువు వెలువడుతుంది?<br>– హైడ్రోక్లొరిక్ ఆమ్లం నుండి ఏది స్థానభ్రంశం చెందుతుంది?<br>– *నిర్ధారణ :* స్థానభ్రంశ చర్యలో ఒక సమ్మేళనంలోని ఒక మూలకాన్ని మూలక స్థానభ్రంశం చెందించి దాని స్థానంలోకి | హైడ్రోజన్<br>హైడ్రోజన్<br>$Zn_{(\text{ఘ})} + 2\,HCl_{(\text{జ.ద్రా})} \rightarrow ZnCl_{2(\text{జ.ద్రా})} + H_2\uparrow$<br>$Zn_{(\text{ఘ})} + H_2SO_{4(\text{జ.ద్రా})} \rightarrow ZnSO_{4(\text{జ.ద్రా})} + H_2\uparrow$<br>హైడ్రోజన్ వాయువు<br>హైడ్రోజన్ వాయువు | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | వస్తుంది.<br>– సాధారణంగా హైడ్రోజన్‌కన్నా ఎక్కువ చర్యాశీలతగల పదార్థాలు హైడ్రోజన్‌ను దాని స్థానం నుండి స్థానభ్రంశం చెందిస్తాయి. | | |
| IVప్రదర్శన చర్చ | | *ప్రయోగం : ఉద్దేశ్యం :*<br>రసాయన స్థానభ్రంశంను పరిశీలించుట.<br>• కావలసిన పరికరాలు : ఇనుప మేకులు, పరీక్షనాళిక, గరుకు కాగితం.<br>• కావలసిన పదార్థాలు : కాపర్ సల్ఫేట్, నీరు.<br>**పద్ధతి :**<br>• రెండు ఇనుప ముక్కలను తీసుకొని గరుకు కాగితంతో రుద్దండి.<br>• ఒక పరీక్షనాళికలో సుమారు 10 మి.లీ.ల కాపర్ సల్ఫేట్ ద్రావణాన్ని తీసుకోండి.<br>• ఒక మేకును కాపర్ సల్ఫేట్ ద్రావణంలో వేయండి. సుమారు 20 ని॥లు పాటు కదల్చకుండా ఉంచండి. | | – ఇనుప ముక్కలు, పరీక్షనాళిక, కాపర్ సల్ఫేట్, స్పటికాలు, నీరు. |

| సోపానాలు<br>(1) | బోధనాంశాలు<br>(2) | బోధనాభ్యసన కృత్యాలు<br>(3) | నల్లబల్ల పని<br>(4) | బోధనోపకరణాలు<br>(5) |
|---|---|---|---|---|
| | | • కాపర్ సల్ఫేట్ ద్రావణం నుండి మేకు తీసి మరియొక మేకుతో పోల్చండి. మీరు ఏమి పరిశీలించారు?<br>పరిశీలన : కాపర్ సల్ఫేట్‌లో ముంచిన మేకు గోధుమ రంగులోకి మారుతుంది.<br>కాపర్ సల్ఫేట్ ద్రావణం రంగు కోల్పోతుంది.<br>రసాయనిక సమీకరణం :<br>$Fe_{\text{ఘ}} + CuSO_{4\,\text{జ.ద్రా}} \rightarrow FeSO_{4\,\text{జ.ద్రా}} + Cu_{\text{ఘ}}$<br>– ముగింపు : కాపర్‌ను దాని స్థానం నుండి ఇనుము స్థానభ్రంశం చెందించింది.<br>– రసాయన స్థాన భ్రంశానికి కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.<br>(విద్యార్థులు చెప్పిన అంశాలను ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాస్తాడు.)<br>పై ఉదాహరణలలో చర్యాశీలతలను బట్టి జింక్, సిల్వర్‌ను మరియు లెడ్, కాపర్‌ను స్థానభ్రంశం చెందించాయి. | – మేకు ఉంచిన కాపర్ సల్ఫేట్ ద్రావణం రంగు మారుతుంది మరియు మేకుపై గోధుమరంగు పూత ఏర్పడుతుంది.<br>$Fe_{\text{ఘ}} + \underset{\text{జ.ద్రా}}{CuSO_4} \rightarrow \underset{\text{జ.ద్రా}}{FeSO_4} + Cu_{\text{ఘ}}$<br><br>ఉదాహరణలు<br>1) $\underset{\text{ఘ}}{Zn} + \underset{\text{జ.ద్రా}}{2AgNO_3} \rightarrow \underset{\text{జ.ద్రా}}{Zn(NO_3)_2} + \underset{\text{ఘ}}{2\,Ag}$<br>2) $\underset{\text{ఘ}}{Pb} + \underset{\text{జ.ద్రా}}{Cacl_2} \rightarrow \underset{\text{జ.ద్రా}}{Pbcl_2} + \underset{\text{ఘ}}{Cu}$ | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | రసాయన ద్వంద్వ వియోగం : <br> - ఒక రసాయనిక చర్యలో రెండు క్రియాజనకాల ధన మరియు ఋణ ప్రాతిపదికలు మార్పు చెందితే అలాంటి చర్యలను ద్వంద్వ వియోగ చర్యలు అంటారు. | *బి. గ్రూపు విద్యార్థులతో కృత్యం చేయటం* <br> • ఒక పరీక్షనాళికలో 2 గ్రా. లెడ్‌నైట్రేట్‌ను 5 మి.లీ.ల నీటిని కలిపి ద్రావణం తయారు చేయండి. <br> • మరియొక పరీక్షనాళికలో 1 గ్రా. పొటాషియం అయొడైడ్‌ను నీటిని కలిపి ద్రావణం తయారు చేయండి. <br> • పొటాషియం అయోడైడ్ ద్రావణంను లెడ్ నైట్రేట్ ద్రావణంతో కలిపితే ఏమి ఏర్పడుతుంది? <br> ఏ రంగు కన్పిస్తుంది? <br> విద్యార్థి : పసుపు రంగు <br> అవక్షేపం ఏర్పడుతుందా? <br> ఇక్కడ ఏర్పడిన అవక్షేపం పేరేమిటి? <br> లెడ్ అయోడైడ్ <br> - పై కృత్యం యొక్క రసాయనిక సమీకరణము చెప్పండి. | పసుపు రంగు <br> అవక్షేపం ఏర్పడుతుంది. <br> అవక్షేపం లెడ్ అయోడైడ్. | - పరీక్షనాళికలు, లెడ్ నైట్రేట్, పొటాషియం, అయోడైడ్, నీరు. |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | అయాన్‌లు మార్చుకోవటం | విద్యార్థులు :<br>$Pb(NO_3)_2 + 2KI \rightarrow PbI_2 + 2KNO_3$<br>(ద్ర) (ద్ర) (ఘ) (ద్ర)<br>లెడ్‌నైట్రిట్ పొటా–షియం అయోడైడ్ లెడ్ – అయోడైడ్ పొటాషియం నైట్రేట్<br>– పై చర్యలోని క్రియజనకం లెడ్‌నైట్రేట్ ఏ మార్పు పొందింది.<br>విద్యార్థులు : క్రియాజనకం లెడ్ నైట్రేట్ రసాయనిక చర్య జరిగి క్రియాజన్యం లెడ్ అయోడైడ్‌గా మారింది.<br>– క్రియాజనకం పొటాషియం అయోడైడ్ చర్య తర్వాత ఏ విధంగా మారింది?<br>విద్యార్థి : పొటాషియం అయోడైడ్ రసాయన చర్య తరువాత పొటాషియం నైట్రేట్‌గా మారంది. | $Pb(NO_3)_2 + 2KI \rightarrow PbI_2 + 2KNO_3$<br>– రసాయనిక చర్య ముందు లెడ్ నైట్రేట్ చర్య తరువాత లెడ్ అయోడైడ్‌గా మార్పు చెందింది. క్రియాజనకం పొటాషియం అయోడైడ్ చర్య తరవాత క్రియాజన్యం పొటాషియం నైట్రేట్‌గా మారంది.<br>– పై రసాయన చర్యలో, లెడ్ అయాన్ మరియు పొటాషియం అయాన్ వాటి స్థానాలను పరస్పరం మార్చుకున్నాయి. | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | – లెడ్ అయాన్, అయోడైడ్ అయాన్‌తో కలసి లెడ్ అయోడైడ్ అవక్షేపం ఏర్పడింది. పొటాషియం, నైట్రేట్ ఆమ్లాలు కలసి పొటాషియం నైట్రేట్ ద్రావణం ఏర్పరుస్తాయి.<br>– ఒక రసాయన చర్యలో రెండు క్రియాజనకాల ధన మరియు ఋణ ప్రాతిపదికలు మార్పు చెందితే అలాంటి చర్యలను ద్వంద్వ వియోగ చర్యలు అంటారు.<br>క్రియాజనకాలు – $\underset{\text{జ.ద్రా}}{Na_2SO_4}$, $\underset{\text{జ.ద్రా}}{BaCl_2}$<br>ద్వంద్వ వియోగం చెందితే వచ్చు క్రియాజన్యాలు ఏమిటి?<br>విద్యార్థి : క్రియాజన్యాలు $NaCl$, $BaSO_4$ రసాయనిక సమీకరణము వ్రాయుము.<br>$\underset{\text{జ.ద్రా}}{Na_2SO_4} + \underset{\text{జ.ద్రా}}{BaCl_2} \rightarrow \underset{\text{ఘ}}{BaSO_4} + \underset{\text{జ.ద్రా}}{2NaCl}$ | లెడ్ అయోడైడ్ అవక్షేపం<br><br>పొటాషియం నైట్రేట్ ద్రావణం | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| V ముగింపు | | – ద్వంద్వ వియోగానికి ఉదాహరణని ఇవ్వండి.<br>– రసాయన స్థానభ్రంశంకు ఒక ఉదాహరణ ఇవ్వండి. | $NaOH + HCl \rightarrow NaCl + H_2O$<br>జ.ద్రా జ.ద్రా జ.ద్రా జ.ద్రా<br>$Fe_{ఘ} + CuSO_4 \rightarrow FeSO_4 + Cu_{ఘ}$<br>జ.ద్రా జ.ద్రా | |
| మూల్యాంకనం | | 1) సిల్వర్ నైట్రేట్ నుండి వెండి (silver) ని గ్రహించడంలో రాగి వెండిని స్థానభ్రంశం చెందిస్తుంది.<br>2) రసాయన స్థానభ్రంశ చర్యకు, ద్వంద్వ వియోగ చర్యకు తేడాలు రాయండి. ఈ చర్యలను తెలిపే సమీకరణాలు వ్రాయండి.<br>3) నీవు ద్వంద్వ వియోగము మరియు స్థానభ్రంశం నత్యజీవితంలో ఎక్కడ ఉపయోగిస్తావు? | | |
| మరుసటి పీరియడ్‌కు సంసిద్ధత | | – విద్యార్థులను పేజి నెంబర్ 38 నుండి 41 వరకు చదవమనాలి. | | కావలసని పరికరాలు :<br>– కాపర్ పోరు, చైనాడిష్, ట్రైపాడ్ స్టాండ్, బున్‌సెన్ బర్నర్. |

## మాదిరి పీరియడ్ బోధన (సోపానాలతో)

**పాఠం పేరు** : రసాయన చర్యలు - సమీకరణాలు

**తరగతి** : 10వ తరగతి

**పీరియడ్** : 7

**సాధించాల్సిన విద్యా ప్రమాణాలు :**

**విషయావగాహన :**

1. ఒక రసాయన చర్యలో ఆక్సీకరణం, క్షయకరణం గురించి వివరిస్తారు.
2. ఇనుము తుప్పు పట్టడానికి గల కారణాలు చెప్పగలరు.
3. ముక్కి పొందడానికి గల కారణాలను వివరిస్తారు.
4. Cuo, Cuగా క్షయకరణం చెందడాన్ని ప్రయోగ పూర్వకంగా వివరిస్తారు.
5. నిత్యజీవితంలో క్షయం జరగడం, ముక్క పోవడం, వంటి వాటిని అవగాహన చేసుకుంటారు. తద్వారా నివారిచుకోగల్గుతారు.

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| I ఉపోద్ఘాతం<br>1. పలకరింపు<br>2. శోధనాత్మక ప్రశ్నలు | | - My dear students good morning to all of you. విద్యార్థికి చిన్న పజిల్ ఇచ్చి వ్రాయమనటం.<br>1) గరుకు కాగితంలో రుద్దిన మేకును కాపర్ సల్ఫేట్ ద్రావణంలో ఉంచితే ఏమవుతుంది? | - విద్యార్థుల సమాధానాలు నల్లబల్లపై వ్రాయటం.<br>$Fe + CuSo_4 \rightarrow FeSo_4 + Cu$ | |

| సోపానాలు (1) | బోధనాంశాలు (2) | బోధనాభ్యసన కృత్యాలు (3) | నల్లబల్ల పని (4) | బోధనోపకరణాలు (5) |
|---|---|---|---|---|
| | | 2) పై రసాయనిక చర్య యొక్క సమీకరణం వ్రాయండి.<br>3) పై రసాయనిక చర్య ఏ రకమైన రసాయనిక చర్య?<br>4) $C + o_2 \rightarrow Co_2$ రసాయనిక చర్యలోకి క్రియజనకాలు మరియు క్రియజన్యాలు చెప్పండి.<br>5) $2Mg + o_2 \rightarrow 2Mgo$ రసాయనిక చర్య క్రియాజనకాలు మరియు క్రియజన్యాలు చెప్పండి. | రసాయనిక స్థానభ్రంశం<br>క్రియాజనకాలు కార్బన్, ఆక్సిజన్<br>క్రియజన్యాలు – $Co_2$<br>$Mg + o_2 –$ 2Mgo<br>క్రియజన్యాలు : మెగ్నీషియం, ఆక్సిజన్<br>క్రియాజన్యాలు : మెగ్నీషియం ఆక్సైడ్ | |
   1) Antacids 2) Tooth Paste 3) Soap Solution 4) Washing Soca Solution

4. నిత్యజీవితంలో $P^H$ యొక్క ఉపయోగములు.

   1) మన జీర్ణవ్యవస్థలో $P^H$ కు చాలా ప్రాధాన్యత కలదు.

   2) మనము తిన్న ఆహార పదార్థాలను బట్టి $P^H$ పెరుగుట, తగ్గుట జరుగుతుంది.

   3) భూమి ఉండే లవణాలను బట్టి $P^H$ మారుతుంది.

# Chem. of Carbon Compounds

1- meth to 10 - dec, 11 - Undercane, 12 - lodercane.

* Removal one hydrogen from the end of the chain is stained by hanging the suffix from one to - yl

  $CH_4$ - methane

  $CH_3$ - methyl

**Rules :**

- The bonges carbon chain is the parent chain.
- Number the carbons of the parent chain from the end that gives the substituents the hnlest numbers. When comparing a series of numbers, the series that is the 'hnlest' is the one which contains the hnlest no. at the occassion of the ist diff. If two or more side chains are equivalent positions, assign the hnlest no. to the one which will come first in the name.
- If the same substituent occurs more than once, the location of each it on which the substituents occurs is of Ven, in addition, the no. of times the substituent group occurs is indicated by a prefix (di, tri, tera .... etc.)
- If there are two or more diff. substituents they are hired in alphabetical order using the base name. The only prefix which is used when putting the substituents in alphabetical order is 'iso' as in isopropyl or ispbntyl.
- If chains of equal lengths are competing for selection as the parent chain, the the choice gives in series to :

  1) The chain which has the greatest no. of side chains.

  2) The chain whose substituents have the lowest numbers.

  3) The chain having the greatest no. of carbon items in the smaller side chain.

  4) The chain having the least bronched side chains.
- A cyclic (ring) hydro carbon is designated by the prefix cycho which appears directly infront of he base name.

**Examples :**

$CH_3$ (on C-2), $CH_2 – CH_3$ (on C-4)

$CH_3 – CH – CH_2 – CH - CH_2 – CH_3$

4 - ethyl 2 methyl hexane

$CH_3 – CH_2$ (on C-4), $CH_3$ and $CH_3$ (on C-5)

$CH_3 – CH – CH_2 – CH – CH – CH_2 - CH_3$

4 - ethyl 3, 3 dimethyl heptane

$CH_3 - CH_2 - CH - CH - CH - CH - CH_3$

| | | | |
|---|---|---|---|
| $CH_3$ | $CH_2$ | $CH_3$ | $CH_3$ |
| | $CH_2$ | | |
| | $CH_3$ | | |

2, 3, 5 trimethyl 4 propyl heptane



methyl cycho propane

$CH_3 - CH_2 - CH - CH - CH_2 - CH_3$

| | |
|---|---|
| $CH_3$ | $CH_2$ |
| | $CH_3$ |

3 - ethyl 4 methyl hexane

## కీలక భావనలు - వివరణ

## కాంతి పరావర్తనం

**ఫెర్మాట్ నియమం :**

కాంతి ఎల్లప్పుడు కనిష్ఠ దూర మార్గంలో ప్రయాణిస్తుందని ఇది స్వీకృతము (Axlom).

↓

**పరావర్తన నియమాలు**

1) పతన కోణం (i), పరావర్తన కోణం (r) లు ఎల్లప్పుడు సమానము.
2) పతన కిరణము, పరావర్తన కిరణము, పతన బిందువు వద్ద గీచిన లంబము ఒకే తలంలో ఉంటాయి.

**కిరణ చిత్రాలు :**

**సమతల దర్పణాలు :-**

1. వస్తువు నుండి కనీసం రెండు కిరణాలను దర్పణంపై పడునట్లు గీయాలి.




Step -1

2. కాంతి పతన బిందువు లంబములు గీయాలి.



Step -2

3. పైన గీచిన రెండు పతన కిరణాలకు పరావర్తన కిరణాలు సమానంగా ఉండాలి.




Step -3

4. పరావర్తన కిరణాలను పటంలో చూపిన విధంగా వెనుకకు పొడిగించాలి. రెండు పరావర్తన కిరణాల ఖండన బిందువు వద్ద ప్రతిబింబము ఏర్పడును. ఇది మిద్యా ప్రతిబింబము.

**గోళాకార దర్పణాలు :**




పుటాకార దర్పణం




కుంభాకార దర్పణం

P – దర్పణ ధృవం

F – ప్రధాననాభి

C – వక్రతా వ్యాసార్ధం

**గోళాకార దర్పణాలకు కిరణ చిత్రాలు గీయుట.**

1) వస్తువు నుండి దర్పణం పైకి ప్రధాన అక్షాంనకు సమాంతరముగా ఒక రేఖ గీయవలెను.




పుటాకార దర్పణం




కుంభాకార దర్పణం

2) దర్పణం పై పతనం చెందిన కిరణాలు ఈ క్రింది విధముగా పరావర్తనం చెందుతాయి. ($\angle i = \angle r$ అయ్యే విధంగా)




పరావర్తన కిరణం 'F' నుండి వెళ్తుంది




పరావర్తన కిరణం వెనకకు పొడిగించగా 'F' గుండా వెళ్తుంది.

3) వస్తువు నుండి రెండవ కాంతికిరణం F నుండి గాని, ‘C’ నుండి గాని పతనం అయ్యే విధంగా గీయాలి.




(F నుండి)




(C నుండి)

4) F నుండి వెళ్ళిన కిరణం ప్రదానాక్షానికి సమాంతరముగా పరావర్తనం చెందుతుంది.

C నుండి నుండి వెళ్ళిన కిరణం అదే మార్గంలో ‘C’ గుండా పరావర్తనం చెందుతుంది.

F నుండి




C నుండి



**సూత్రాలు :**

1) దర్పణ సూత్రం $\frac{1}{f}=\frac{1}{v}+\frac{1}{u}$

2) ఆవర్ధనం $m=\frac{hi}{ho}$ (లేదా) $m=-\frac{v}{u}$

3) వక్రతా వ్యాసార్థం R = 2$f$

**సంజ్ఞ సంప్రదాయం :**

1. దూరాలను అన్ని దర్పణ ధృవం నుండి కొలవాలి.
2. కాంతి ప్రయాణించిన దిశలో కొలిచిన దూరం ధనాత్మకం కాంతి ప్రయాణ దిశకు వ్యతిరేఖ దిశలో కొలిచినది ఋణాత్మకం.
3. వస్తువు ఎత్తు ప్రతిబింబం ఎత్తు ప్రదానాక్షానికి పైన ఉంటే ధనాత్మకం, క్రింది భాగంలో ఉంటే ఋణాత్మకం.
4. పుటాకార దర్పణాలకు నాభ్యంతరం ఋణాత్మకం, కుంభాకార దర్పణాలకు నాభ్యంతరం ధనాత్మకం.

## విద్యుత్ ప్రవాహం

**వాహకాలు - బంధకాలు**

* విద్యుత్ ప్రవాహ సూత్రం

  $i = x/\text{t}, \quad i = \text{nAQVd}$

  ఈ సమీకరణంలో n, A లు ధనాత్మకం. ఋణావేశాలకు 'q' ఋణాత్మకం Vd ధనాత్మకం. కావున విద్యుత్ ప్రవాహ దిశ ఋణావేశ ప్రవాహ దాశకు వ్యతిరేకం.

* తెరిచిన వలయంలో టర్మినల్స్ మధ్య పొటెన్షియల్ బేధమే విద్యుత్ చాలక బలం వి.చా.బ ఘటం వెలుపల, లోపల విద్యుత్‌ను ప్రవహింపజేస్తుంది.

  వి.చా.బ ఎల్లప్పుడు పొ.భే. కంటే ఎక్కువ.

  వి.చా.బ. వలయంలో పొ.భే.ని క్రియేట్ చేస్తుంది.

  వి.చా.బ వలయం యొక్క నిరోధంపై ఆధారపడదు.

  వి.చా.బ. స్థితి

* ఓమ్ నియమం : $V \propto I, V = IR$
* ఓమీయ, నాన్ ఓమియ వాహకాలు.
* నిరోధం యొక్క వ్యుత్క్రమమే వాహకత, యూనిట్ : mho or siemen
* ఏ ఉష్ణోగ్రత వద్దనైతే ఒక వాహక నిరోధం బ్రాన్యమగునో ఆ ఉష్ణోగ్రతకు సందిగ్ధ ఉష్ణోగ్రత అంటారు. ఈ స్థితిలా ఉన్న వాహకము సూపర్ కంట్వర్.

ఉదా : 4.2 K వద్ద Hg.

3.5 K వద్ద Bq

* ఒక వాహక నిరోధము - 1) పదార్థ స్వభావంపై

2) వాహకం పొడవు పై

$$R \propto l, \qquad \frac{R_1}{R_2} = \frac{l_1}{l_2}$$

3) వాహకం మధ్యచ్ఛేద వైశాల్యంపై ఆధారపడును.

$$R \propto \frac{1}{q} \qquad \Rightarrow \quad R \propto \frac{1}{A}$$

$$\Rightarrow \quad \frac{R_1}{R_2} = \frac{a_2}{a_1} \qquad \Rightarrow \quad R = l\frac{1}{A}$$

$l \rightarrow$ విశిష్ఠ నిరోధము.

* లోహాలతో చేసిన వాహకాల నిరోధము ఉష్ణోగ్రతతో పెరుగుతుంది.

ఉదా: బల్బ్‌లోని ఫిలమెంట్.

మిశ్రమ లోహాల నిరోధము పై ఉష్ణోగ్రత ప్రభావం ఉండదు.

ఉదా: మాంగనీస్, యురేడ, గ్రీన్ సిల్వర్, కాన్‌స్టాన్‌టన్.

* శ్రేణి సంధానం.

* సమాంతర సంధానం

* కిర్‌చాప్ నియమాలు - జంక్షన్ నియమం, వాప్ నియమం.

* విద్యుత్ సామర్థ్యము.

## విద్యుదయస్కాంతత్వం

**అయస్కాంత క్షేత్రం :**

- ❍ దండయస్కాంతం చుట్టూ వివిధ ప్రదేశాలలో దిక్సూచి అపవర్తనం ఆధారంగా 'క్షేత్రం' అవగాహన పరచడం.
- ❍ క్షేత్రానికి ఉండే లక్షణాలు : క్షేత్ర దిశ, క్షేత్ర బలం.
- ❍ అయస్కాంత బలరేఖలను గీయడం.
- ❍ అయస్కాంత బలరేఖలు ఊహాత్మకమైనవి. బలరేఖలు సంవృతా వక్రాలు.
- ❍ ఒక క్షేత్రం యొక్క బలం, దిశలలో ఏ ఒక్కటైనా క్షేత్రంలోని వివిధ స్థానాలను బట్టి మారితే దానిని "అసమక్షేత్రం" అంటాం. క్షేత్రబలం,

దిశ రెండూ క్షేత్రమంతటా స్థిరంగా ఉంటే, దానిని "సమక్షేత్రం" అంటాం.

**అయస్కాంత అభివాహం :** ❍ అయస్కాంత క్షేత్రంలోని ఒక అసంపూర్ణ తలం గుండా పోయే బలరేఖల సంఖ్యను అయస్కాంత అభివాహం (ϕ) అంటాం.

**అయస్కాంత అభివాహ సాంద్రత :** అయస్కాంత క్షేత్రానికి లంబంగా ఉన్న ప్రమాణవైశాల్యం గల తలం గుండాపోయే బలరేఖల సంఖ్యను అయస్కాంత అభివాహ సాంద్రత లేదా అయస్కాంత క్షేత్ర ప్రేరణ (B) అంటాం.

$$B = \frac{\phi}{A}, \quad \phi = BA$$

❍ అయస్కాంత క్షేత్రం 'B' కి, A వైశాల్యం గల తలం యొక్క లంబానికి మధ్య కోణం θ అయినప్పుడు

$$\text{అయస్కాంత అభివాహ సాంద్రత } B = \frac{\text{అయస్కాంత అభివాహం}}{\text{ప్రభావ వైశాల్యం}}$$

$$B = \frac{\phi}{A\cos\theta} \quad \Rightarrow \quad \phi = BA\cos\theta$$

**విద్యుత్ ప్రవాహం వలన ఏర్పడే అయస్కాంత క్షేత్రం :**

❍ 1) తగవలన 2) తీగచుట్టవలన 3) సోలినాయిడ్ వలన

❍ విద్యుత్ ప్రవాహదిశకు అనుగుణంగా అయస్కాంత క్షేత్ర దిశను వివరించేందుకు "కుడిచేతి బొటనవేలు, ముడిచిన మిగతావేళ్ళు" ఆధారంగా చేసుకుంటాం.

**అయస్కాంత క్షేత్రంలో కదిలే ఆవేశంపై ప్రయోగింపబడే బలం :**

❍ f ఆవేశం v వేగంతో అయస్కాంత క్షేత్రానికి లంబంగా కదిలితే దానిపై ప్రయోగింపబడే బలం F = qvB

❍ అయస్కాంత క్షేత్రంలో ఆవేశకణం చలించేటప్పుడు క్షేత్రానికి, ఆవేశ వేగానికి మధ్యకోణం θ అయితే కదిలే ఆవేశంపై ప్రయోగింపబడే బలం F = qvB sin θ

❍ అయస్కాంత క్షేత్రంలో చలించే ధనావేశంపై ప్రయోగింపబడే బలం దిశను తెలుసుకునేందుకు 'కుడిచేతి నియమం' వాడతాం.

❍ బలం ఎల్లప్పుడూ క్షేత్రానికి, వేగానికి లంబంగా ఉంటుంది.

❍ L పొడవుగల ఏకరీతి అయస్కాంత క్షేత్రం (B)కు లంబంగా ఒక విద్యుత్ ప్రవాహం గల తీగనుంచితే, దానిపై చర్యజరిపే క్షేత్ర బలం F = ILB

- అయస్కాంత క్షేత్రంతో విద్యుత్ ప్రవాహం గల తీగ ‘θ’ కోణం చేస్తే, దానిపై పనిచేసే బలం $F = ILB \sin \theta$ అవుతుంది.
- సమక్షేత్రంలో విద్యుత్ ప్రవహించే తీగను ఉంచినపుడు అసమక్షేత్రం ఏర్పడి, ఆ తీగ బలహీన క్షేత్ర భాగంవైపు కదలడానికి ప్రయత్నిస్తుంది.

**సమక్షేత్రంలో విద్యుత్ ప్రవహించే తీగచుట్టను ఉంచితే :**

- విద్యుత్ మోటార్ పనిచేయి విధానం

**విద్యుత్ ప్రవాహం లేని తీగచుట్టను అయస్కాంత క్షేత్రంలో తిరిగేటట్లు చేస్తే :**

- విద్యుత్ అయస్కాంత ప్రేరణ.

**విద్యుదయస్కాంత ప్రేరణ**

**– ఫారడే నియమం :**

- తీగచుట్టలో అయస్కాంత అభివాహాన్ని నిరంతరంగా మారుస్తూ ఉంటే ఆ తీగ చుట్టలో విద్యుత్ ప్రవాహం ఏర్పడుతుంది.
- ప్రేరిత విద్యుచ్ఛాలక బలం = అభివాహంలో మార్పు/కాలం

$$\varepsilon = \frac{\Delta\phi}{\Delta t}$$

- తీగ చుట్టలో అభివాహ మార్పును వ్యతిరేకించే దిశలో ప్రేరణ విద్యుత్ ప్రవాహం ఉంటుంది. దీనినే “లెంజ్ నియమం” అంటాం.
- ఫారడే నియమం – వినియోగం : ఎలక్ట్రిక్ జనరేటర్ (AC, DC).

××××

# 8. సైన్స్ కార్యక్రమాలు

ప్రతీ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సైన్సు కార్యక్రమాలు విధిగా నిర్వహించాలి. పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే వివిధ సైన్స్ కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలి. అకాడమిక్ కాలండర్‌లో పొందుపరచిన విధంగా వివిధ మాసాలలో వచ్చే సైన్స్‌కు సంబంధించిన ముఖ్య తేదీలలో సైన్స్ కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలి.

సైన్స్ కార్యక్రమాలు ఎందుకు నిర్వహించాలి?

- విద్యార్థులలో శాస్త్రీయ వైఖరులు పెంపొందించడానికి
- తరగతి గదిలో సాధ్యం కాని, పరికల్పనలు నిర్ధారించే ప్రయోగాలు చేయడానికి
- పిల్లలలో పరిశీలనా శక్తిని, పరిశోధనాభిలాషను పెంపొందించడానికి
- విజ్ఞాన శాస్త్రంలో వస్తున్న మార్పులు, పురోగతిని ఎప్పటికపుడు తెలుసుకోవడానికి
- సామాజిక స్పృహ, సామాజిక రుగ్మతలపై, మూఢనమ్మకాల, నిరోధానికై, శాస్త్రీయ ఆలోచనలకై
- విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి
- Scientific temper, Scientific culture విద్యార్థులలో పెంపొందించుటకు
- విద్యార్థులలో సహజంగా ఉండే జ్ఞాన కాంక్షకు మరింత పదును పెట్టడానికి
- పాఠశాలలను వైజ్ఞానిక కేంద్రాలుగా మార్చటానికి

● శాస్త్రవేత్తలను, వారి కృషిని, వారు కనుగొన్న అంశాలను, ప్రకృతిలోని వివిధ దృగ్విషయాలను, జీవవైవిధ్యాన్ని గౌరవించేలా, ప్రశంసించేలా విద్యార్థులను ప్రోత్సహించడానికి

**సైన్స్ కార్యక్రమాలు ఎలా నిర్వహించాలి :**

● పాఠశాల స్థాయిలో నిర్వహించే అన్ని సైన్స్ కార్యక్రమాలలో అందరు విద్యార్థులు పాల్గొనేలా చేయాలి.

● సైన్స్ ల్యాబ్ (ప్రయోగశాల) కు సంబంధించిన పరికరాలను ప్రదర్శనగా ఉంచి వాటిని విద్యార్థులకు పరిచయం చేయాలి.

● పాఠశాల స్థాయిలో సైన్స్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి

● పాఠశాల స్థాయిలో సైన్స్ మేళాలు, TLM మేళాలు నిర్వహించాలి.

● వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులచే ఏర్పాటు చేయించాలి.

● కార్యక్రమం ప్రధాన అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి.

● సమాజ అవగాహనకు అవసరమయిన కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు అవగాహన ర్యాలీలు నిర్వహించాలి.

● కార్యక్రమంలో భాగంగా చర్చలు, క్విజ్‌లు, సెమినార్స్, వర్క్‌షాపులు నిర్వహించాలి.

● శాస్త్రవేత్తల జన్మదినాలు, కనుగొన్న రోజులలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి.

● ఆ కార్యక్రమంలో శాస్త్రవేత్తల కృషిని, వారు సైన్సుకు చేసిన సేవలను విద్యార్థులకు వివరించాలి.

● వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ ప్రకృతి సంరక్షణ మొదలైన కార్యక్రమాలను కూడ నిర్వహించాలి.

ఉదా॥ world Hand wash day, world Environment day, world health day, world water day ....

● జిల్లా / రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు, Inspire కార్యక్రమాలు, జాతీయ సైన్సు సెమినార్లు, జాతీయ సైన్సు నాటక పోటీలు, బాలల జాతీయ సైన్సు కాంగ్రెస్ వంటి కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనేలా ప్రోత్సహించాలి.

## క్షేత్ర పర్యటనలు (Feild Trips)

భోదనాభ్యసన ప్రక్రియల్లో భాగంగా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాన్ని కల్గించడానికి, సమగ్ర అభివృద్ధికి, ప్రకృతిలోని ద్విగ్విషయాలను పరిశీలించడానికి క్షేత్ర పర్యటనలు దోహదం చేస్తాయి.

జీవశాస్త్ర బోధనలో భాగంగా కింది స్థలాలను సందర్భోచితంగా పర్యటించాలి. వాటిలో ముఖ్యమైన క్షేత్ర స్థలాలు జంతుప్రదర్శనశాలలు, బొటానికల్ గార్డెన్స్, వస్తు ప్రదర్శన శాలలు, కార్ఖానాలు, సముద్ర నదీ తీరాలు, వివిధ పరిశ్రమలు, ఆరోగ్యకేంద్రాలు, కోళ్లఫారాలు డైరీఫాంలు, పంటపొలాలు, చెక్‌డ్యాం, ఆనకట్టలు.

క్షేత్ర పర్యటనకు తగిన ప్రణాళిక, అధికారుల మరియు ప్రధానోపాధ్యాయుల అనుమతి తప్పని సరి. సందర్శిస్తున్న క్షేత్రంలో చేయవలసి కార్యక్రమం యొక్క వర్క్‌షీట్ తయారుచేసి విద్యార్థులందరికి ఇవ్వాలి. పరిశీలనలను, సేకరించి సమాచారాన్ని ఇచ్చిన వర్క్‌షీట్‌లో నమోదు చేయించాలి. అవసరమైన సామగ్రి సేకరించుకొని రావాలి. మరుసటి రోజు దానిపై సమీక్ష లేదా విశ్లేషణ చర్చ జరగాలి. దీనివల్ల పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, తోటి పిల్లలతో తదానుభూతితో ఉండటం, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఇతరుల నుండి సహకారం పొందడం సహకరించుకోవడం, ప్రకృతి పట్ల, వనరుల పట్ల సానుకూల దృక్పథం అలవడుతుంది.

భావనల అవగాహనతో పాటు జీవులలో వైవిధ్యాన్ని పరిశీలించడం, మొక్కలు జంతువుల పట్ల సానుభూతి చూపడం, వనరులను రక్షించడం అలవడుతుంది.

## సైన్స్ క్లబ్

ప్రతి పాఠశాలలో తరగతి వారిగా లేదా పాఠశాల మొత్తంలో సైన్స్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యం. సైన్స్‌క్లబ్‌లు సంవత్సర కాలం చేయవలసిన కార్యక్రమాలను నిర్ధేశించుకోవాలి. సైన్స్ క్లబ్ సభ్యులు చేయవలసి కార్యక్రమాలు

- ప్రయోగశాల నిర్వహణ చేయడం
- కృత్యాలు, ప్రయోగాలు, ప్రాజెక్టులకు కావలసిన సేకరించవలసిన వనరులు సమకూర్చడం, వాటితో అవసరమైన TLM రూపొందించడం.
- సైన్స్ గోడ పత్రిక నిర్వహణ
- ప్రశ్నల పెట్టె నిర్వహణ (Question Box)
- వివిధ అవగాహన కార్యక్రమాల నిర్వహణ – ర్యాలీలు, కరపత్రాలు, బ్యానర్ల ద్వారా అవగాహన
- సైన్స్ ఫేర్ ఇన్‌స్పైర్, సైన్స్ ఎగ్జిబిట్స్ తయారీ, క్విజ్‌ల నిర్వహణ, సింపోజియం, డిబేట్‌లు నిర్వహించడం
- హరితహారం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం, నాటిన మొక్కల పెంపక బాధ్యత తీసుకొని పెంచడం.

## INSPIRE (Innovation in Science pursuit for Inspired Research)

ఈ పథకం కింద దేశంలోని అన్ని పాఠశాలలు తమ విద్యార్థుల పేర్లను నమోదు చేసుకోవచ్చు. 6 నుండి 10 తరగతి చదువుచున్న ఆసక్తి కలిగినవారు. అన్ని వివరాలతో Inspire వెబ్‌సైట్లో నమోదు చేసుకోవాలి. ఈ వివరాలు జిల్లా స్థాయి అధికారులకు పంపాలి.

ప్రతి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి ప్రతి విద్యార్థికి రూ.5000/- చొప్పున చెక్ రూపంలో అందజేస్తారు. ప్రాజెక్టు తయారీ, రవాణా ఖర్చులకు ఈ మొత్తం వినియోగించాలి. విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణల ఖర్చులకు ఈ మొత్తం వినియోగించాలి. ప్రదర్శించడానికి, విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి శాస్త్ర సాంకేతిక రంగాల అంశాలను విద్యార్థులకు పరిచయం చేయడానికి ఇది దోహదం చేస్తుంది.

విద్యార్థులు తయారు చేసిన Science Exhibits డివిజన్ స్థాయిలో ప్రదర్శించి, వాటిలో Innovative Exhibits ను ఎంపికచేసి రాష్ట్రస్థాయిలో ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. రాష్ట్రస్థాయిలో మొత్తం Exhibits లో most Innovative Exhibits లో 5% జాతీయస్థాయికి ఎంపిక చేస్తారు.

విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు తప్పనిసరిగా Inspire కి ఎంపిక అయిన విద్యార్థులచే Science Exhibits తయారు చేయించి వారిలోని Innovative Ideas ను ప్రదర్శించడానికి అవకాశం కల్పించాలి.

## నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ (NCSC) 2015

విద్యార్థులలో శాస్త్రీయ జిజ్ఞాస, శాస్త్రీయ జ్ఞానం దృక్పథం, వైఖరులు పెంపొందించుటకు 10-17 సం॥ల పిల్లల కొరకు ఏర్పాటు చేసింది నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్. దీనిని 1993లో ప్రారంభించారు.

**NCSC లక్ష్యాలు**

- యువ శాస్త్రవేత్తలలో (విద్యార్థులలో) ఉన్న సృజనాత్మక, ఉత్సుకత, సమస్యలకు పరిష్కారం చూపాలనే వారిలోని తృష్ణను ప్రయోగాల ద్వారా కొనసాగించడం
- మన చుట్టూ ఉన్న సమాజంలోని సమస్యలను గుర్తించి వాటికి విజ్ఞాన శాస్త్రం ద్వారా పరిష్కారాలు వెతకటం, సాధ్యాసాధ్యాలను పరికల్పన చేయడం, ప్రయోగాలు చేయడం.
- ఉజ్వల దేశ భవిష్యత్తును ఊహించడం, అందుకనుగుణంగా కృషి చేయడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం.
- శాస్త్రీయ స్వభావాన్ని, ప్రయోగాల ద్వారా కనుగొన్న అంశాలు ప్రదర్శించడం, పరిశీలించడం, డేటా సేకరించడం, విశ్లేషించడం, శాస్త్రీయ పద్ధతి అన్వేషించడం, నేర్చుకోవడం.

ప్రతి సంవత్సరం జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో అన్ని పాఠశాలలు పాల్గొనవచ్చు. జాతీయస్థాయిలో ప్రతి సం॥ డిసెంబర్ 27-31 తేదీలలో 500 మంది విద్యార్థులు 5 రోజుల పాటు జరిగే వివిధ సైన్స్ కార్యక్రమాలలో పాల్గొనవచ్చు. వారి ప్రాజెక్టులను ప్రదర్శించవచ్చు.

| |
|---|
| 2015 సం॥నకు గాను ఫోకల్ థీమ్ : Understanding weather and climate. |

## జాతీయ అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాలు

సైన్స్ దినోత్సవం లేదా వారోత్సవం జరుపుకునే సందర్భంలో ఆ రోజు యొక్క ప్రాముఖ్యత అవగాహన చేసుకోవడం ద్వారా స్ఫూర్తి పొందడం జరుగుతుంది. ఉదా॥ జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28) డా॥ సి.వి. రామన్ పరిశోధనల స్ఫూర్తి. పేద కుటుంబం నుండి నోబుల్ పురస్కారం అందుకొనే స్థాయికి ఎదిగిన విధానం ప్రతి ఒక్కరిని ఉత్తేజితులను చేస్తుంది. పాఠశాలలో నిర్వహించదగిన వివిధ సైన్స్ దినోత్సవాలు అకడమిక్ కాలండర్‌లో పొందు పరచడం జరిగింది. కొన్ని దిగువ ఇవ్వబడ్డాయి.

1. జనవరి 1వ వారం ఇండియన్ సైన్స్ కాంగ్రెస్
2. జనవరి 9 హరగోవింద్ ఖురానా జయంతి.
3. జనవరి 30 జాతీయ కుష్టు వ్యతిరేక దినం
4. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం (సి.వి.రామన్ స్పెక్ట్రమ్ ఆవిష్కరణ రోజు)
5. మార్చి 16 తట్టు టీకా రోజు
6. మార్చి 20 ప్రపంచ అటవీ దినోత్సవం
7. మార్చి 23 ప్రపంచ వాతావరణ దినం
8. ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినం
9. ఏప్రిల్ 22 ఏర్త్‌డే
10. మే 1-7 మలేరియా నివారణ వారోత్సవాలు
12. మే 22 అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం
13. మే 31 వరల్డ్ నో టొబాకోడే (ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం)
14. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం
15. జూన్ 26 అంతర్జాతీయ మత్తుపదార్థాల దుర్వినియోగం మరియు అక్రమట్రాఫికింగ్ వ్యతిరేకదినం

16. జూలై 11 ప్రపంచ జనాభా దినోత్సవం

17. జూలై 25 ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

18. ఆగస్టు 1-7 ప్రపంచ తల్లిపాల వారోత్సవం

19. ఆగస్టు 12 విక్రమ్ సారాభాయి జయంతి.

20. ఆగస్టు 25 - సెప్టెంబర్ 8 జాతీయ కంటిదాన పక్షోత్సవాలు

21. సెప్టెంబర్ 1-7 జాతీయ పోషకాహర వారోత్సవాలు

22. సెప్టెంబర్ 8 అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

23. సెప్టెంబర్ 16 ప్రపంచ ఓజోన్ దినం

24. అక్టోబర్ 1 స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

25. అక్టోబర్ 14 ప్రపంచ పక్షి సంరక్షణ దినం

26. అక్టోబర్ 1-7 వన్యప్రాణి వారోత్సవాలు

27. అక్టోబర్ 1వ సోమవారం ప్రపంచ సహజావరణ దినం

28. అక్టోబర్ 1వ సోమవారం విశ్వ బాలల దినోత్సవం

29. అక్టోబర్ 16 ప్రపంచ ఆహార దినోత్సవం

30. నవంబర్ 10 అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం

31. నవంబర్ 19 డిసెంబర్ జాతీయ పర్యావరణ మాసం

32. నవబంర్ 21 సి.వి. రామన్ వర్ధంతి

33. నవంబర్ 30 జగదీష్ చంద్రబోస్ జయంతి

34. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినం

35. డిసెంబర్ 2 జాతీయ కాలుష్య నివారణ దినం

36. డిసెంబర్ 14 జాతీయ శక్తి వనరుల దినోత్సవం

37. డిసెంబర్ 29 అంతర్జాతీయ జీవ వైవిధ్య దినం

38. డిసెంబర్ 27-31 నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్

## జాతీయ గ్రీన్ కోర్ సభ్యులు

NEC (National Green Corps)

జాతీయ గ్రీన్ కోర్ గ్రూపును జీవశాస్త్ర ఉపాధ్యాయులు నిర్వహించాలి. విద్యార్థులలో NGC గ్రూపును పాఠశాలలో ఏర్పాటు చేయాలి. వీరు పాఠశాలలో, బయట జరిగే అన్ని పర్యావరణ సంబంధ కార్యక్రమాలను నిర్వహించాలి. మొక్కలను నాటడం, పెంచడం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించుటకు ప్రచార కార్యక్రమాలు చేపట్టడం చేయాలి. దీనికొరకు కరపత్రాలు పంచడం, ర్యాలీలు నిర్వహించడం, క్షేత్రస్థాయిలో పాఠశాలలో ఆవాస ప్రాంతాలలో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం చేయాలి.

జిల్లా స్థాయిలో గ్రీన్ కోర్ కార్యక్రమాల కొరకు కరపత్రాలు, గోడపత్రికలు మరియు ఇతర సామగ్రిని పాఠశాలలకు పంపిణి చేస్తారు. కనీసం నెలకు ఒకసారి మొక్కల పెంపకం, వాటి సంరక్షణ, బడి తోట పెంపకం, గ్రీన్ కార్యక్రమాల అవగాహనపై పాఠశాల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలి.

## విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు
## నేషనల్ మీన్స్ కమ్ - మెరిట్ స్కాలర్‌షిప్ (NMMS)

NMMS పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2008 మే లో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇచ్చి తరువాతి దశలో అధ్యయనం చేయడానికి ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. ఏడాదికి 6000/- (500/- నెలకు) చొప్పున 9వ తరగతి నుండి డిగ్రీ వరకు ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్ అందిస్తారు. దీనికొరకు విద్యార్థులు 8వ తరగతిలో పరీక్ష రాయవలసి ఉంటుంది. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 1,50,000/- ఉండి, ఎంపిక అయిన విద్యార్థులు వారి బ్యాంక్ ఖాతాలలోకి నేరుగా నగదు బదిలి జరుగుతుంది. సైన్స్ ఉపాధ్యాయులు చొరవ తీసుకొని ప్రతిభ కలిగిన విద్యార్థులను ఈ పరీక్షకు సిద్ధం చేసి పరీక్ష రాయించాలి. దరఖాస్తులు సెప్టెంబర్ పరీక్ష, నవంబర్‌లో ఉంటుంది. మొదటి వారంలో తీసుకుంటారు.

## NTSE (నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్)

దేశంలో అత్యంత ప్రతిభావంతమైన 1000 మందిని రెండు స్థాయిలలో పరీక్షద్వారా ఎంపిక చేసి, వారికి స్కాలర్‌షిప్‌లు అందజేస్తారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దీనికి అర్హులు. ప్రాథమిక పరీక్షకు సుమారు 3,00,000 మంది విద్యార్థులు హాజరవుతారు. రెండవదశ పరీక్షకు 4000 మందిని ఎంపిక చేస్తారు. రెండవ దశ పరీక్షలో నెగటివ్ మార్కులుంటాయి. ఇంటర్వ్యూ మరియు రాత పరీక్ష ద్వారా 1000 మందిని ఎంపిక చేస్తారు. ఉపాధ్యాయులు ప్రతిభావంతులైన విద్యార్థులకు అవగాహన కల్పించి పరీక్షకు సిద్ధం చేసి పరీక్ష రాసేవిధంగా ప్రోత్సహించాలి.

డివిజన్, జిల్లా, కేంద్రాలలో పరీక్షా కేంద్రాలు ఉంటాయి. పై పరీక్షలకు సంబంధించి సెప్టెంబర్ నెలలో దరఖాస్తు చేసుకోవాలి. వివరాలు వెబ్‌సైట్లో అందుబాటులో ఉంటాయి. పరీక్షకు హాజరయ్యే వారి దరఖాస్తులు నింపి వివరాలు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో అందజేయాలి.

××××

# 8. స్కూల్ కాంప్లెక్స్

- స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ అవసరమేమిటి?
- స్కూల్ కాంప్లెక్స్ ద్వారా సైన్స్ ఉపాధ్యాయులకు ఉన్న ఉపయోగాలేమిటి?
- స్కూల్ కాంప్లెక్స్‌ల ద్వారా ఏఏ కార్యక్రమాలు చేపట్టవచ్చు ?

రాష్ట్రంలోని అన్ని మండలాలలో పాఠశాలలను అనుసంధానం చేస్తూ స్కూల్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. స్కూల్ కాంప్లెక్స్ గుర్తించిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆ కాంపెక్స్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

**ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల టీచర్లకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు సంబంధించి ఏవిధంగా ఏర్పాటుచేసుకోవాలి ?**

- ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేసే సబ్జెక్టు (జీవశాస్త్రం) టీచర్ల సమావేశాల నిర్వహణకు ప్రతి రెండు లేదా మూడు మండలాలకు కలిపి, ఒక ఉన్నత పాఠశాలను సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్‌గా ఏర్పాటు చేసుకోవాలి.
- ప్రధానోపాధ్యాయుల బోధనాసబ్జెక్టు జీవశాస్త్రం ఉన్న పాఠశాలను, పూర్తిస్థాయిలో ప్రయోగశాల ఉన్న పాఠశాలను జీవశాస్త్ర సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్ కేంద్రంగా ఎన్నుకోవాలి.
- ఆయా మండలాలలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేసే జీవశాస్త్రం బోధించే టీచర్లు అందరూ తప్పకుండా సమావేశాలకు హాజరు కావాలి.

- విద్యాసం॥లో కనీసం ఆరు సమావేశాలు నిర్వహించాలి. ప్రతిసమావేశానికి జీవశాస్త్ర ఉపాధ్యాయులందరూ హాజరు కావాలి.
- మొదటి సమావేశం రోజు మిగిలిన నెలల్లో ఏ రోజు నిర్వహించాలి, ఏఏ అంశాలు ఎజెండాలో ఉండాలి, ఎవరెవరు ఏఏ బాధ్యతలు తీసుకోవాలో తాత్కాలికంగా అందరూ చర్చించి నిర్ణయించుకోవాలి.

**ఉపయోగాలు**

వృత్తి నైపుణ్యాలు పెంచుకొనుటకు, విద్యకు సంబంధించిన అనుభవాలు ఇతరులతో పంచుకొనుటకు స్కూల్స్ కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగపడతాయి. ఎప్పటికప్పుడు మారే ప్రపంచంలో నూతనాంశాలు తెలుసుకునేందుకు, బోధనాభ్యసనలో, వృత్తిలో తమకు తెలిసిన, ఎదురైన అంశాలను ఇతరులకు అందించేందుకు సరయిన వేదిక స్కూల్ కాంప్లెక్స్. అన్ని పాఠశాలల్లో గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, అంతర్జాలం వంటి వనరులు అందుబాటులో ఉండకపోవచ్చు. ఈ సౌకర్యాలు కలిగినటువంటి తోటి ఉపాధ్యాయుల నుండి సలహాలు, సహకారం తీసుకొనుటకు, చర్చించుటకు ఉపయుక్తమైన కేంద్రం స్కూల్ కాంప్లెక్స్.

**ఏం జరగాలి ?**

- ముందురోజే స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు క్లస్టర్స్ రిసోర్స్ పర్సన్ (CRP), తమ పాఠశాలలో జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయుల సహకారంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి.
- ప్రార్థన సమయానికి 9.30కు ముందే అందరు ఉపాధ్యాయులు సమావేశానికి హాజరు కావాలి.
- అజెండా ప్రకారం ప్రతీ అంశం నిర్వహించాలి.
- ఎవరికి ఏ బాధ్యతలు అప్పగిస్తే వారు ఆ బాధ్యతలు నిర్వహించాలి.
- రాబోయే నెలలోని సిలబస్ అంశాలు, వాటికి సంబంధించిన బోధనాభ్యసన ప్రక్రియలు, బోధనాసామగ్రి గురించి చర్చించాలి. ప్రయోగాలు, కృత్యాలు రూపొందించుకోవడంపై చర్చించాలి.
- రాబోయే నెలలో నిర్వహించే నిర్మాణాత్మక, సంగ్రహణాత్మ మూల్యాంకనానికి సంబంధించిన అంశాలు చర్చించాలి. పరీక్షాంశాలు తయారు చేసి చర్చించాలి.
- ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని ఒక పీరియడ్‌లో బోధనా సోపానాలను ఉపయోగించి ఎలా బోధనాభ్యసన నిర్వహించాలో ప్రదర్శించాలి. ప్రదర్శనపై అందరూ చర్చించాలి.

- పాఠ్యాంశం వారీగా చేయించాల్సిన కృత్యాలు, ప్రయోగాలు, ప్రాజెక్టులు, సైన్స్ సంబంధ కార్యక్రమాలు, వాటికి సంబంధించిన పట్టికలు రూపొందించాలి. వాటికి సంబంధించిన సామగ్రిని సేకరించడం, రూపొందించడం చేయాలి.
- నిరాసక్తంగా ఎవరూ ఉండరాదు. ప్రతి ఒక్కరు ప్రతి అంశంలో చురుకుగా పాల్గొనాలి. తమ భాగస్వామ్యం పూర్తిస్థాయిలో ఉండునట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలి.
- తాము తయారుచేసిన, సేకరించిన, తెలిసిన, బోధనాభ్యసన సామగ్రి గురించి, వనరులు అవి లభించే ప్రదేశాలు, వాటిని వాడే విధానం గురించి అందరికి వివరించాలి.
- ప్రత్యేక కార్యక్రమాల ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి.
- సా॥ 4.45 వరకు అందరూ ఉండాలి.
- స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూర్తి సమయం – సమావేశాలకే కేటాయించాలి.
- పర్యవేక్షణ ఉన్నను, లేకున్నను స్కూల్ కాంప్లెక్స్ సమావేశం విజయవంతం చేయడం విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయుల బాధ్యత.
- స్కూల్ కాంప్లెక్స్ కేంద్రంలోని గ్రంథాలయం, దృశ్యశ్రవణ పరికరాలు, ప్రయోగశాల, ఇతరములను సమర్థవంతంగా వినియోగించుకోవాలి.
- తాము చదివిన పుస్తకాలను టీచర్లు ప్రదర్శించి దానిని వివరించాలి. ఏ తరగతిలో ఏఏ పాఠ్యాంశాలకు ఏ విధంగా ఆ పుస్తకాంశాలను వినియోగించుకోవచ్చో వివరించాలి, చర్చించాలి.
- జిల్లా / డివిజన్ స్థాయిలో శిక్షణ నిచ్చిన రిసోర్స్ పర్సన్‌ను గాని, ఉన్నత విద్యార్హతలు కలిగి చురుకుగా సైన్స్ కార్యక్రమాల్లో పాల్గొని, పాఠశాలలో విరివిగా సామగ్రి ఉపయోగించిన టీచర్‌ను కార్యదర్శిగా నియమించాలి.

**స్కూల్ కాంప్లెక్స్ ఏం లేకున్నా కూడా సమర్థవంతంగా నిర్వహించవచ్చు?**

- స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మొత్తం సమయం లేకపోవడం, రాకపోవడం.
- నిశ్చితమైన అజెండా లేకపోవడం
- గ్రంథాలయం, సామగ్రి అందుబాటులో లేకపోవడం.

ఇవన్నీ లేకున్నా జీవశాస్త్ర ఉపాధ్యాయులు సమావేశాలను విజయవంతం చేయవచ్చా?

అభిప్రాయాలు, ఆచరణలో మార్పురావాలి.

జీవశాస్త్ర ఉపాధ్యాయ బృందం ఉంటే చాలు. మిగిలిన అంశాలు ఉంటే బాగుంటుంది. కాని సమావేశ కేంద్ర బిందువులు జీవశాస్త్ర ఉపాధ్యాయులే కదా!

**అజెండా అంశాలు**

| | |
|---|---|
| 9.30–9.40 | ప్రకృతి ప్రార్థన |
| 9.40–10.30 | విద్యార్థుల ప్రగతిపై చర్చ (పాఠశాల వారిగా) |
| 10.30–11.30 | రాబోయే నెలలోని సిలబస్ అంశాలపై చర్చ |
| 11.30–11.40 | స్వల్ప విరామం |
| 11.40 – 1.00 | పరీక్షాంశాల తయారీ (FA, SA) |
| 1.00 – 2.00 | భోజన విరామం |
| 2.00 – 3.00 | ఒక పాఠ్యాంశానికి సంబంధించి పీరియడ్, బోధనా సోపానాలపై ప్రదర్శన చర్చ |
| 3.00 – 4.00 | నేను చదివిన సైన్స్ పుస్తకం / గ్రంథాలయంలోని ఒక సైన్స్ పుస్తకంపై చర్చ |
| 4.00 – 4.45 | కరదీపికలోని ఏవేని రెండు అధ్యాయాలపైచర్చ. |

ఉపాధ్యాయుల అవసరాలకు అనుగుణంగా చర్చనీయాంశాలను మార్చుకోవచ్చును. ప్రత్యేక దినాలు, కార్యక్రమాలకు సంబంధించిన అంశాలు, ఇతర అంశాలను చేర్చుకోవాలి. శిక్షణలలో చర్చించిన అంశాలను, ఇచ్చిన మాడ్యుల్‌లోని ఒక్కో అధ్యాయాన్ని నిశితంగా చర్చించడం చేయాలి.

- స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమావేశాల నివేదికలను మండల, డివిజన్, జిల్లా విద్యాధికారులకు అందజేయాలి.
- స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాలలకు సంబంధించిన అంశాలు, బడి పిల్లల నమోదు, నిలకడ, గుణాత్మక విద్య, వసతులు, నిర్వహించే కార్యక్రమాలు ఇలా పాఠశాల విద్యకు సంబంధించిన అన్ని అంశాలపై చర్చించాలి. విజయవంతమైన బోధనా విధానంలో, బోధనాభ్యసన సామగ్రి, ఉపాధ్యాయుల వినూత్న ఆలోచనల అమలు వంటి వాటిపై లక్ష్యాత్మక చర్చ నిర్వహించాలి.
- స్కూల్ కాంప్లెక్స్‌లో మేళా, ప్రతిభాపోటీలు, పిల్లల పత్రిక, సమాచార బులెటిన్ వంటి వాటిని నిర్వహించాలి.
- ప్రతీ అంశాన్ని డాక్యుమెంట్ చేయాలి.

- టెలివిజన్, డి.వి.డి. ప్లేయర్, మన టీవి, కెమెరా, గ్రంథాలయం, బోధనాభ్యసన సామగ్రి, ప్రయోగశాల వంటివి అధీన పాఠశాలలకు అందుబాటులో ఉంచాలి. అందరూ వినియోగించుకోవాలి.

**స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో ఏమేం చేయవచ్చు?**

- ఒక రోజు నిర్ణయించుకొని పాఠ్యపుస్తకాలలోని ప్రయోగాలతో విజ్ఞాన మేళా నిర్వహించాలి.
- స్థానిక జ్ఞాన వ్యవస్థలకు చెందిన వ్యక్తులను, ఇతర విషయ నిపుణులను పిలిపించి పాఠ్యాంశాలపై లోతైన అవగాహనకు కృషి చేయాలి.
- తమ పాఠశాలల్లో నిర్వహించిన ప్రాజెక్టులతో ప్రదర్శన నిర్వహించాలి.
- ప్రత్యేక రోజులు, సైన్స్ సంబంధ కార్యక్రమాలలో అందరిని భాగస్వాములను చేస్తూ నిర్వహించాలి. (హరితహారం)
- సైన్స్ క్లబ్‌లు ఏర్పాటు చేసి, వాటి గురించి వాటితో నిర్వహించే కార్యక్రమాల గురించి చర్చించవచ్చు.
- ICT అంశాలతో ప్రదర్శనలు నిర్వహించవచ్చు.
- సిలబస్ అంశాలకు సంబంధించి స్థానికంగా క్షేత్ర పరిశీలనకు ఉపాధ్యాయ బృందం (స్కూల్ కాంపెక్స్ ఉన్న గ్రామం/ పట్టణంలోనే) వెళ్లాలి. పరిశీలనలను నమోదు చేసుకొని వచ్చి చర్చించాలి.
- స్థాయిలేని పిల్లల కోసం ప్రత్యామ్నాయ కృత్యాలను, పద్ధతులను చర్చించి ప్రణాళిక రూపొందించుకోవాలి.
- సెన్స్ ఫేర్, ఇన్‌స్పైర్ వంటి కార్యక్రమాలకై రూపొందించిన ప్రాజెక్టులపై చర్చించాలి.

**స్కూల్ కాంప్లెక్స్‌లో అందుబాటులో ఉంచుకోవలసిన సామగ్రి**

- పాఠ్యపుస్తకం చివర, కరదీపికలలో ఇచ్చిన రెఫరెన్స్ పుస్తకాలలో వీలయినన్ని సేకరించి అందుబాటులో ఉంచాలి.
- ప్రయోగాలు, కృత్యాలు నిర్వహించుటకు కావలసిన సామగ్రిని, ప్రత్యామ్నాయ సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలి.
- అంతర్జాలం నుండి సమాచారాన్ని సంగ్రహించుకోవడం కొరకు స్కూల్ కాంపెక్స్ కంప్యూటర్ ల్యాబ్‌లో అంతర్జాల సదుపాయం అందుబాటులో ఉంచాలి.
- సైన్స్ రిపోర్టర్, సైన్స్ టీచర్, ncert webnet వంటి మాసపత్రికలు, SCERT, SSA, RMSA లో రూపొందించిన అన్ని మాడ్యూళ్లను అందుబాటులో ఉంచాలి.

# 10. FAQ's - Frequently Asked Question
# తరచుగా అడిగే ప్రశ్నలు

**1. ప్రతి పాఠ్యాంశంలో అన్ని విద్యా ప్రమాణాలు ఉంటాయా?**

జ. దాదాపు అన్ని పాఠ్యాంశాలలో ఉంటాయి. కొన్ని పాఠ్యాంశాలలో ఉండకపోవచ్చును.

**2. ప్రశ్నాపత్రం తయారీలో విద్యా ప్రమాణాల భారత్వం ప్రకారం ఉంటాయా?**

జ. ఖచ్చితంగా భారత్వం ఆధారంగానే తయారు చేయాలి. SCERT Module లో పొందుపర్చిన భారత్వ ఆధారంగా ప్రశ్నలు ఉండాలి.

**3. "ఆలోచించండి-చర్చించడం" లో ఇచ్చిన కృత్యాలు తరగతి గదిలో నిర్వహించాలా?**

జ. ఆ కృత్యాలను విద్యార్థి వ్యక్తిగతంగా ప్రయత్నించేందుకు ఇవ్వబడినాయి. (ఉపాధ్యాయుని సహకారంతో) తరగతి బయట మరియు తరగతిలో కూడా నిర్వహించవచ్చు.

**4. భౌతిక రసాయన శాస్త్రంలో ముఖ్యమైన చాప్టర్లు ఏవి?**

జ. నూతన పాఠ్యపుస్తకం, పరీక్షల సంస్కరణలు ప్రకారం అన్ని ముఖ్యమైనవే. ఈ రకమైన ప్రశ్నలు ఈ పాఠంలో నుండి ఇన్ని ప్రతిసారి వస్తాయని నిబంధనలేదు. కాబట్టి అన్ని పాఠ్యాంశాలు సమానమే.

**5. S.A ప్రశ్నాపత్రంలో అన్ని పాఠ్యాంశాలు కవరు చేస్తారా? లేదా? కొన్ని ముఖ్యమైనవి చేస్తారా?**

జ. అన్ని పాఠ్యాంశాలను కవరు చేస్తారు.

**6. ఏ ఏ పాఠ్యాంశాల నుండి వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు?**

జ. Blue Print Weightage ప్రకారం పాఠ్యాంశాలకు నిర్ధారించి ఇస్తారు. ఇది ప్రతిసారి ఒకేలా ఉండాలని నిబంధన లేదు.

**7. F.A. లో ఎన్ని విద్యా ప్రమాణాల మీద స్లిప్ టెస్ట్ తీసుకోవాలా?**

జ. సైన్సులో నిర్ధారించిన 7 విద్యా ప్రమాణాల మీద ఎన్నిటినైనను తీసుకొనవచ్చు. 1 నుండి 3వ వరకు పెట్టుకోవచ్చు. ఒక్కొక్కసారి ఒక్కొక్క విద్యాప్రమాణాన్ని పరిశీలించవచ్చు.

**8. Slip Test, Lab Record, Project Work కు వేరువేరుగా నోటు పుస్తకాలు పిల్లలచే పెట్టించాలా?**

జ. అవసరం లేదు. 200 పేజీల నోటు పుస్తకంను మూడు భాగాలు చేసి ఒకభాగంలో స్లిప్‌టెస్ట్‌లు, రెండవ భాగంలో ల్యాబ్ కృత్యాలు, మూడవ భాగంలో ప్రాజెక్టు పనులు రాయించాలి.

**9. ఎన్ని రోజులు F.A. నోటు పుస్తకాలు భద్రంగా ఉంచాలి.**

జ. RTE ప్రకారం రెండు సంవత్సరాల వరకు నోటుపుస్తకాలు భద్రంగా ఉంచాలి.

**10. Lesson/Unit Plan తప్పకుండా రాయాలా వద్దా?**

జ. తప్పకుండా రాయాలి. తరగతి గది బోధనలో Unit/Lesson Plan, T.B, Reference Book తప్పకుండా తరగతి గదిలో తీసుకొని పోవాలి.

**11. Period Plan కూడా రాయాల్సి అవసరం ఉందా?**

జ. రాయనవసరం లేదు. కాని తరగతి గది బోధనకు ప్రణాళిక అనుకోని అమలుపర్చాలి.

**12. ఒక విద్యా సంవత్సరంలో ఎన్ని Lab Activities, Project Works నిర్వహించాలి ?**

జ. ఏవైనా నిర్వహించవచ్చును. కాని. 4 F.A. లకు 4 Lab activities, 4 Projects మాత్రం తప్పకుండా రికార్డు చేయించాలి.

**13. ఏ విద్యాప్రమాణాల నుండి వ్యాస రూప ప్రశ్నలు వచ్చే అవకాశం కలదు?**

జ. I, III, IV, V వచ్చే అవకాశం ఉంది. కాని ఈ విద్యా ప్రమాణాల నుండే వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వాలనే నిబంధన లేదు.

**14. పిల్లలను సమాధానంలను ఏలా రాయించాలి?**

జ. వ్యాసరూపంలో కాకుండా పాయింట్‌వైజ్‌గా వ్రాసే విధంగా సాధన చేయించాలి.

**15. Key Words (కీలక పదాలు) వల్ల ఉపయోగం ఏమిటి?**

జ. కీలక పదాల వల్ల పాఠ్యాంశం బోధనలో కాకుండా, బోధన అనంతరం కూడా పున:శ్చరణ జరుపుటకు ఉపయోపడుతాయి.

**16. పాఠంలో ఇచ్చిన "ఆలోచించండం-చర్చించండి" మీకు తెలుసా? అనేవి ప్రశ్నల రూపంలో అడగవచ్చునా?**

జ. పరోక్షంగా అడగవచ్చును.

**17. పిల్లలచే పాఠ్య పుస్తకాలను చదివించాలా?**

జ. తప్పకుండా చదివిస్తూ, కీలక పదాలను గుర్తిస్తూ వాటిని అవగాహనపరుస్తూ బోధనకు కొనసాగించాలి.

**18. ప్రతి పాఠ్యాంశానికి ఉపాధ్యాయుడు అదనపు ప్రశ్నలు తయారు చేసుకోవాలా?**

జ. అవును. ఇవి విద్యార్థులకు ప్రతిస్పందనల కింద ఇవ్వవచ్చును.

**19. పాఠం మధ్యలో ఉండే ప్రశ్నలను జవాబులను పిల్లలచే రాయించాలా?**

జ. ప్రతిస్పందనల కింద విద్యార్థులచే రాయించాలి.

**20. సైన్సు కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించాలా?**

జ. విద్యా క్యాలెండర్‌లో సూచించిన విధంగా తప్పకుండా నిర్వహించాలి.

**21. ప్రయోగాలు, ఉపాధ్యాయుడు చేయాలా? విద్యార్థులు చేయాలా?**

జ. విద్యార్థులచే స్వంతంగా చేసే విధంగా ఉపాధ్యాయుడు ప్రోత్సహించాలి.

**22. ప్రయోగ సామగ్రి సరిపోయేంతగా లేనప్పుడు ఏమి చేయాలి?**

జ. విద్యార్థులచే గ్రూపులుగా/జట్టుగా చేసి నిర్వహించాలి. లేదా ప్రత్యామ్నాయ పరికరాలతో ప్రయోగాలు చేయించాలి.

**23. ప్రయోగాన్ని జట్లలలో నిర్వహించినపుడు జట్టు సభ్యులందరు నివేదిక రాయాలా?**

జ. అవును. అందరు ప్రయోగ నివేదికను వ్యక్తిగతంగా రాయవల్సిందే.

**24. పాఠ్యాంశంలోని మధ్యలో వచ్చే పట్టికలు ఎవరు పూర్తి చేయాలి?**

జ. తరగతి గదిలో చర్చించిన పిదప ఉపాధ్యాయుని సహకారంతో విద్యార్థులచే పూర్తి చేయించాలి.

**25. బోధనాంతరం ఏమి చేయించాలి?**

జ. పాఠ్యాంశం చివర గల కృత్యాలు, ప్రాజెక్టులు చేయించాలి.

**26. పాఠ్యపుస్తకంలో ఉన్న నిర్వచనాలు పరీక్షలో ఉన్నవి ఉన్నట్లు రాయాలా? స్వంతంగా రాయాలా?**

జ. అర్థం/భావం మారకుండా స్వంతంగా రాయాలి.

**27. Openended ప్రశ్నలకు, ఎలా మార్కులు ఇవ్వాలి?**

జ. క్లుప్తంగా చదివి, అది ప్రశ్నకు సంబంధించిన సమాధానం అయితే అది ఎంతవరకు సరైనదో నిర్ధారించి ఆ మేరకు మార్కులు ఇవ్వాలి.

××××

# 11. Concept Mapping

## 1. ఉష్ణము (Concept Map)



# 2. రసాయనిక చర్యలు – సమీకరణాలు



# 3. కాంతి పరావర్తనం


ఫెర్మాటి నియమము (Axiom)
పరావర్తన నియమాలు
కిరణ చిత్రాలు
సూత్రాలు
$\frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$
$m = \frac{hi}{ho} = -\frac{u}{v}$
సమతల దర్పణాలు
గోళాకార దర్పణాలు
ఉపయోగాలు
ప్రటకార దర్పణాలు
కుంభాకార దర్పణాలు
ఉపయోగాలు
సంజ్ఞా సాంప్రదాయం
సమస్యల సాధన

# 4. ఆమ్లాలు-క్షారాలు



పదార్థాలు
ఆమ్లాలు
క్షారాలు
లవణాలు
భౌతిక ధర్మాలు
రుచి
స్పర్శ చూచుటకు
సూచికలు
సహజ
సున్నం
క్యాబేజినీరు
రసాయన సూచికలు
మిథైల్ ఆరంజ్
ఫినాప్తలీన్
$P^H$
రసాయన ధర్మాలు
లోహాలతో చర్య
లోహాక్సైడ్‌లతో చర్య
అలోహాక్సైడ్‌తో చర్య
కార్బనేటులతో చర్య
బైకార్బోనేట్లతో చర్య
నీటితో చర్య
అయనీకరణ
క్షారాలతో చర్య
ఆమ్లాలతో చర్య
తటస్థీకరణ
లవణం
బలం
$P^H$
గణన
స్కేలు
విలువలు
నిజజీవిత ఉపయోగాలు
భౌతిక ధర్మాలు
రుచి
స్పర్శ
సూచికలు
భౌతిక
పసుపు
రసాయన
లిట్మస్
మిథైల్ ఆరంజ్
ఫినాప్తలీన్
స్ఫటీకరణం
లవణల $P^H$
ఆమ్లలవణం
$Caocl_2$
$CaSo_4\ 2H_2o$
క్షారలవణం
$Na_2Co_3$
$NaHCo_3$
తటస్థ లవణం
$NaCl$

# 5. సమతల ఉపరితలాలు మరియు వక్రతలాల వద్ద కాంతి వక్రీభవనం

↓

- వక్రీభవనం
  - సమతలం వద్ద వక్రీభవనం
    - ↓ దీర్ఘచతురస్రాకార గాజు దిమ్మె
      - లంబవిస్థాపనం (నిలువు విస్థాపనం)
      - పార్శ్వ విస్థాపనం
  - ↓ వక్రీభవన గుణకం → $n = \frac{c}{v}$
    - ↓ సాపేక్ష వక్రీభవన గుణకం → $n_{21} = \frac{n_2}{n_1} = \frac{v_1}{v_2}$
    - ↓ ఫెర్మాట్ నియమం
    - ↓ స్నెల్స్ నియమం → $n_1 \sin i = n_2 \sin r$
    - ↓ సందిగ్ధ కోణం
    - ↓ సంపూర్ణాంతర పరావర్తనం → $n = \frac{\sin i}{r}$
    - ↓ అనువర్తనాలు
  - వక్రతలం వద్ద వక్రీభవనం
    - ↓ రెండు యానకాలను వేరు చేసేతలం వద్ద సూత్రం

      $$\frac{n_2}{v} - \frac{n_1}{u} = \frac{n_2 - n_1}{R}$$

    - కటకాలు మరియు రకాలు
      - కరణ చిత్రాలు
      - ఉపయోగాలు
      - ↓ సూత్రాలు
        - కటక సూత్రం

          $$\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$$

        - కటక తయారీ సూత్రం

          $$\frac{1}{f} = (r-1)\left(\frac{1}{R_1} - \frac{1}{R_2}\right)$$

# 6. మానవుని కన్ను - రంగుల ప్రపంచం



# 7. పరమాణు నిర్మాణం


పరమాణువు
పరమాణు నమూనాలు
Models
వర్ణపటం
కాంతి తరంగ స్వభావం
విద్యుదయస్కాంత వర్ణపటం
ప్లాంక్ సిద్ధాంతం
రూథర్ ఫోర్డ్ నమూనా
కేంద్రకం
బోర్ సోమర్‌ఫీల్డ్ నమూన
బోర్ నమూనా
కక్ష్యలు-ఉపకక్ష్యలు
స్థిర కక్ష్యలు
క్వాంటం యాంత్రిక
పరమాణు నమూనా
డీ బ్రోగ్లీ సమీకరణం
ష్రోడింజర్ తరంగ
సమీకరణం
ఎలక్ట్రాన్ విన్యాసం
క్వాంట సంఖ్యలు
ఆర్బిటాల్స్
nl^x
పౌలీనియమం
ఆఫ్‌బౌ నియమం
మాయిలర్ చిత్రం
హుండ్ నియమం
అసాధారణ ఎలక్ట్రాన్ విన్యాసం
n l m s
ఆర్బిటాల్ ఆకృతులు
S, P, d, f

# 8. మూలకాల వర్గీకరణ - ఆవర్తన పట్టిక (Concept Map)

- మూలకాలను క్రమపద్ధతిలో అమర్చవలసిన అవసరం
- డాబరీనర్ త్రిక సిద్ధాంతం
  - పరిమితులు
- న్యూలాండ్ అష్టక నియమం
  - న్యూలాండ్ మూలకాల పట్టిలో లోపాలు
- మెండలీవ్ ఆవర్తన పట్టిక
  - పట్టికలో ముఖ్యాంశాలు (5)
    - మెండలీవ్ ఆవర్తన పట్టిక పరిమితులు
- ఆధునిక ఆవర్తన పట్టిక
  - గ్రూపుల వివరాలు
  - పీరియడ్ వివరాలు
  - ఆవర్తన పట్టికలో మూలకాల ఆవర్తన ధర్మాలు (గ్రూపులు, పీరియడ్లలో)
    - సంయోజకత
    - పరమాణు వ్యాసార్థం
    - అయనీకరణ శక్తి
      - అయనీకరణ శక్తి ఆధారపడే అంశాలు
        - కేంద్రక ఆవేశం
        - స్క్రీనింగ్ ఫలితం
        - ఆర్బిటాళ్ళ చొచ్చుకుపోయే స్వభావం
        - స్థిరమైన ఎలక్ట్రాన్ విన్యాసం
        - పరమాణు వ్యాసార్థం
    - ఎలక్ట్రాన్ ఎఫినిటి
    - ఋణవిద్యుదాత్మకత
- లోహాలు మరియు అలోహాలు
  - ధర్మాలు

# 9. రసాయన బంధం


అయానిక బంధం
సమయోజనీయ బంధం
వేలన్సీ ఎలక్ట్రాన్ సిద్ధాంతం
లూయిస్ బాక్యల నిర్మాణం
అష్టక నియమం
కేలన్సీ ఎలక్ట్రాన్ సిద్ధాంతం
VSEPRT సిద్ధాంతం
ఆనయాన్ ఏర్పడుట
కేటయన్ ఏర్పడుట
వేలన్సీబంధ్ సిద్ధాంతం
ఉదాహరణలు
ఉదాహరణ
సంకరీకరణం
అయానిక పదార్థాలలో
అయానుల అమరిక
ఉదాహరణలు
ఆకృతులు
కేటయాన్లు, అనయాన్లును
ప్రభావితం చేయు అంశాలు
అయానిక, సంయోజనీయ పదార్థం ధర్మాలు

# 10. విద్యుత్ ప్రవాహం


ఉపోద్ఘాతము
వాహకాలు
బంధకాలు
విద్యుత్ ప్రవాహం
i = u/t = nqAvd
పొటెన్షియల్ బేధం (ఎలక్ట్రిక్ ఫీల్డ్)
విద్యుత్ సామర్థ్యం
ఓవర్ లోడ్
షార్ట్ సర్క్యూట్
వి.చా.బ (రసాయన బలం)
బ్యాటరీలు
ఓమ్‌నియమం - విద్యుత్ ఘాతం
విద్యుత్ వలయం - కిర్చాఫ్ నియమాలు
జంక్షన్ నియమం
వాప్ నియమం
నిరోధం (భావన)
శ్రేణి సంధానం
సమాంతర సంధానం
నిరోధం - ప్రభావితం చేసే అంశాలు
నిరోధం - ఉష్ణోగ్రత
నిరోధం - పదార్థ స్వభావం
నిరోధం - వాహకం పొడవు
నిరోధం - మధ్యచ్ఛేద వైశాల్యం

# 11. విద్యుదయస్కాంతత్వం (Concept Map)

- ఉపోద్ఘాతం
  → అయిర్‌స్టెడ్ ప్రయోగం

- అయస్కాంత క్షేత్రం (సమ, అసమ)
  → అయస్కాంత అభివాహం ($\phi$) (బలరేఖలు)
  → అయస్కాంత అభివాహ సాంద్రత $(B) = \frac{\phi}{A}$
  - → అయస్కాంత క్షేత్రానికి లంబంగా ఏకాంక వైశాల్యాన్ని పరిగణించినపుడు $(\phi = BA)$
  - → అయస్కాంత క్షేత్రానికి కొంత కోణంతో ఏకాంక వైశాల్యాన్ని పరిగణించినపుడు $(\phi = BA\cos\theta)$

- విద్యుత్ ప్రవాహం వలన ఏర్పడే అయస్కాంత క్షేత్రం, దిశ
  - → తీగవల్ల
  - → తీగచుట్ట వల్ల (కుడిచేతి బొటనవేలు ఆధారంగా చెప్పడం)
  - → సోలినాయిడ్ వల్ల

- చలనంలో ఉన్న ఆవేశం పై, విద్యుత్ ప్రవాహం గల తీగలపై అయస్కాంత క్షేత్ర బలం, దిశ. (ధనావేశానికి సంబంధించిన కుడిచేతి నియమం)
  → విద్యుత్ ప్రవాహం గల తీగపై పనిచేసే బల ప్రభావాన్ని ప్రయోగపూర్వకంగా చూడడం
  → విద్యుత్ మోటార్ (అయస్కాంత క్షేత్రంలో ఉంచబడిన విద్యుత్ ప్రవాహం గల తీగచుట్ట ప్రవర్తించే తీరు)

- విద్యుదయస్కాంత ప్రేరణం (ప్రేరిత విద్యుత్ ప్రవాహం)
  → ఫారడే నియమం $\varepsilon = \frac{\Delta\phi}{\Delta t}$
  → ప్రేరిత విద్యుత్ ప్రవాహం దిశ, శక్తినిత్యత్వ నియమం (లెంజ్ నియమం)
  → ఎలక్ట్రిక్ జనరేటర్
  - → AC
  - → DC

# 12. లోహ సంగ్రహణ శాస్త్రం



# 13. కార్బన్ - దాని సమ్మేళనాలు



# 12. Self Appraisal Sheet

- వార్షిక ప్రణాళికను తయారు చేసి ప్రధానోపాధ్యాయుని ఆమోదం పొందినారా అవును/కాదు
- పాఠ్యప్రణాళికలో ఉపాధ్యాయుని ప్రతిస్పందనలకు అనుగుణంగా బోధనాభ్యసన ప్రక్రియల్లో మార్పు చేసుకున్నారా అవును/కాదు
- పాఠం బోధించకముందే రకరకాల అనుబంధ గ్రంథాలను చదివి, సమాచారాన్ని సేకరించి, నమోదు చేసుకున్నారా? అవును/కాదు
- పాఠ్యపుస్తకాన్ని సమగ్రంగా చదివారా? ముందు మాటను చదివారా? అవును/కాదు
- పాఠం బోధించడానికి అనువైన బోధనాభ్యసన సామగ్రిని గుర్తించి సేకరించినారా? అవును/కాదు
- పాఠం బోధించేటప్పుడు పిల్లలను కృత్యాలలో పాల్గొనే విధంగా చేసినారా? అవును/కాదు
- కృత్యాలలో చురుకుగా పాల్గొనే విద్యార్థులను గుర్తించారా? అవును/కాదు
- కృత్యాలలో పిల్లలు పాల్గొనక పోవడానికి కారణాలు నమోదు చేసినారా? అవును/కాదు
- పాఠం బోధించిన తరువాత నిర్దేశించిన విద్యాప్రమాణాలు సాధించారా? అవును/కాదు
- సాధించకపోవడానికి కారణాలు రాశారా? అవును/కాదు
- కృత్యం నిర్వహించేటప్పుడు ఎదురయ్యే సమస్యల నమోదు చేశారా? అవును/కాదు
- ఫార్మెటివ్ అసెస్‌మెంట్‌లో భాగంగా ప్రయోగ రికార్డులో పిల్లలు ప్రయోగ విధానాన్ని స్వంతంగా రాసి నమోదు చేశారా? అవును/కాదు

- నోట్‌బుక్‌లో అభ్యసనాన్ని మెరుగుపర్చుకుందాం, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు గైడ్ / స్టడీమెటీరియల్ నుండి కాకుండా సొంతంగా రాశారా? అవును/కాదు
- ప్రాజెక్టు పనులలో భాగంగా పిల్లలు సమాచారాన్ని సేకరించి విశ్లేషించారా? సోపానాల ప్రకారం ప్రాజెక్టు నిర్వహించారా? అవును/కాదు
- స్లిప్‌టెస్ట్‌లో విద్యాప్రమాణాలకు అనుగుణంగా ప్రశ్నలు ఇచ్చారా? పిల్లలు విశ్లేషణాత్మకంగా సొంతంగా రాశారా? పిల్లలు రాసిన తరువాత చర్చించారా? అవును/కాదు
- పిల్లలు వ్రాసిన నోట్స్‌ను దిద్ది మార్కులు వేశారా? అవును/కాదు
- దిద్దిన మార్కులను ప్రధానోపాధ్యాయునికి చూపించారా? అవును/కాదు
- స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌కు హాజరై మాదిరి పాఠ్య బోధన చేశారా? అవును/కాదు
- Science fair, Science Exhibition, Inspire వంటి కార్యక్రమాలకు పిల్లలను గైడ్ చేసి వివిధ ప్రాజెక్టులు / TLM తయారు చేసి పాల్గొనే విధంగా చేసినారా? అవును/కాదు
- ప్రయోగాలు పరికరాలు పాఠశాలలో అందుబాటులో లేనప్పుడు ప్రత్యామ్నాయ పరికరాలను ఉపయోగించి ప్రయోగాలు నిర్వహించారా? అవును/కాదు
- పాఠశాలలో సైన్సు క్లబ్స్ / ఆరోగ్య బాలల సంఘాలు ఏర్పాటు చేసి, వారి పనిని పర్యవేక్షిస్తున్నారా? అవును/కాదు
- పిల్లల ఫార్మేటివ్ / సమ్మేటివ్‌లో సాధించిన గ్రేడ్‌లను రిజిస్టర్‌లో నమోదు చేసినారా? అవును/కాదు
- ఉపాధ్యాయుల కొరకు తయారు చేసిన శిక్షణ కరదీపికలు చదివారా? శిక్షణలో పాల్గొన్నారా? ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయా? అవును/కాదు
- విద్యార్థులచే సైన్సుకి సంబంధించి నూతన ఆవిష్కరణలు, అప్‌డేట్ సమాచారాన్ని పత్రికల ద్వారా పుస్తకాల ద్వారా సేకరించి గోడపత్రికపై పెట్టి ప్రదర్శిస్తున్నారా? అవును/కాదు
- పాఠశాలలో మధ్యాహ్నభోజనం, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణం, చేతులు శుభ్రంగా కడగడం గురించి సూచనలిస్తున్నారా? అవును/కాదు
- ల్యాబ్ మెటీరియల్‌కి సంబంధించి స్టాక్ రిజిష్టర్ నిర్వహించి ప్రయోగ పరికరాలను పిల్లలచే వినియోగిస్తున్నారా? అవును/కాదు

# Self Appraisal Sheet

| | Name of the Teacher | Subject : Biology |
|---|---|---|
| 1. | వార్షిక ప్రణాళికను తయారు చేసినారా? | అవును/కాదు |
| 2. | పాఠ్యప్రణాళికను తయారు చేసినారా? | అవును/కాదు |
| 3. | పాఠ్యపుస్తకంలోని ముందుమాట, ఉపాధ్యాయుల సూచనలు, విద్యార్థి సూచనలు చదివారా? | అవును/కాదు |
| 4. | పాఠ్యపుస్తకంలోని అన్ని పాఠ్యాంశాలు సమగ్రంగా చదివి అవగాహన చేసుకున్నారా? | అవును/కాదు |
| 5. | భౌతికశాస్త్ర ఉపాధ్యాయ కరదీపకను చదివారా? | అవును/కాదు |
| 6. | ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలకు హాజరైనారా? | అవును/కాదు |
| 7. | స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరైనారా? | అవును/కాదు |
| 8. | Inspire కార్యక్రమంలో భాగంగా పిల్లలకు మార్గదర్శకునిగా వ్యవహరించారా? | అవును/కాదు |
| 9. | జాతీయ సైన్సు కాంగ్రెస్‌లో పిల్లలను భాగస్వామ్యులు చేశారా? | అవును/కాదు |
| 10. | సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించారా? | అవును/కాదు |
| 11. | సైన్సు క్లబ్‌లు నిర్వహించారా? | అవును/కాదు |
| 12. | సైన్స్ డే నిర్వహించారా? | అవును/కాదు |
| 13. | క్షేత్ర పర్యటనలు నిర్వహించారా? | అవును/కాదు |
| 14. | విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా? | అవును/కాదు |
| 15. | గ్రంథాయలంలోని సైన్సు పుస్తకాలను పిల్లలచే చదివించారా? | అవును/కాదు |
| 16. | పాఠ్యప్రణాళిక ఆధారంగా పాఠ్యాంశాలు పూర్తి చేశాను? | అవును/కాదు |
| 17. | విషయానికి సంబంధించిన అనుబంధ పుస్తకాలను చదివారా? | అవును/కాదు |
| 18. | బోధనాభ్యసన సామాగ్రిని వాడారా? | అవును/కాదు |
| 19. | పీరియడ్ బోధనా సోపానాలకు అనుగుణంగా బోధించారా? | అవును/కాదు |

| | Name of the Teacher | Subject : Biology |
|---|---|---|
| 20. | పాఠ్యంలోని కృత్యాలు నిర్వహించారా? | అవును/కాదు |
| 21. | ప్రయోగశాల కృత్యాన్ని పిల్లలతో నిర్వహించారా? | అవును/కాదు |
| 22. | ప్రయోగశాల కృత్యాన్ని విద్యార్థులు నమోదు చేసినారా? | అవును/కాదు |
| 23. | ప్రయోగశాలలో ప్రయోగ పరికరాలు విద్యార్థులకు అందుబాటులో ఉంచారా? | అవును/కాదు |
| 24. | ప్రయోగశాలలో తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి పిల్లలకు వివరించారా? | అవును/కాదు |
| 25. | ప్రాజెక్టు నిర్వహణపై పిల్లలకు సూచనలిచ్చారా? | అవును/కాదు |
| 26. | ప్రాజెక్టుల నిర్వహణకు కావల్సిన వనరులను సమకూర్చారా? | అవును/కాదు |
| 27. | నోటు పుస్తకాలు దిద్దారా? | అవును/కాదు |
| 28. | అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల లోపాలను గ్రహించి వాటిని సవరించారా? | అవును/కాదు |
| 29. | నిర్ధేశించిన విద్యా ప్రమాణాలు సాధించారా? | అవును/కాదు |
| 30. | FA లను మూల్యాంకనం చేసి గ్రేడింగ్ నమోదు చేశారా? | అవును/కాదు |
| 31. | సంగ్రహణాత్మక మూల్యాంకనంకు సంబంధించిన జవాబు పత్రాలు దిద్దినారా? | అవును/కాదు |
| 32. | సంగ్రహణాత్మక మూల్యాంకనంలో దిద్దిన జవాబుపత్రాలను విద్యార్థులకు చూపించారా? | అవును/కాదు |
| 33. | సంగ్రహణాత్మక మూల్యాంకనం గ్రేడింగ్ నమోదు చేశారా? | అవును/కాదు |

It would be to let every child be the planner, director and assessor of his own education to allow and encourage him, with the inspiration and guidance of more experienced and expert people and as much help as he asked for to decide what he is to learn, when he is to learn it, how he is to learn it, and how well he is learning it. It would be to make our schools, instead of what they are which is jails for children into a resource for free and independent learning, which every one in the community of whatever age, could use as much or as little as he wanted

**- John Holt.**